నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
శనివారం 27-4-2024 పేజీలు9
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



## విశాఖ పార్లమెంటు స్థానంలో
# 33 నామినేషన్లకు ఆమోదం



**ఆరు నామినేషన్ల తిరస్కరణ-పరిశీలకులు, అభ్యర్థుల సమక్షంలో పరిశీలనా ప్రక్రియ నిర్వహించిన ఆర్.వో., జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున**

విశాఖపట్నం, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా విశాఖపట్టణం పార్ల మెంటు స్థానానికి దాఖలైన మొత్తం 39 నామినేషన్లలో 33 పత్రాలకు పార్లమెంటు నియోజకవర్గ ఆర్.వో., జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున ఆమోదం తెలిపారు. అర్హత లేని ఆరు నామినేషన్ పత్రాలను నిబంధనలను అనుసరించి తిరస్కరించారు. పార్లమెంటు నియోజకవర్గ మిగతా 2లో

## ఎన్నికల ప్రచారంలో..
# సకుటుంబ సపరివార సమేతంగా..!

**-అభ్యర్థుల కుటుంబీకుల ప్రచారంలో క్యాడర్‌లో జోష్ -గెలుపే లక్ష్యంగా సుడిగాలి ప్రచారం**
**-ఉత్తరాంధ్ర జిల్లాల్లో అధికంగా బంధువర్గం ప్రచారం-తమవారిని గెలిపించాలంటూ అభ్యర్ధన**



నరసన్నపేటలో ప్రచారం చేస్తున్న దాసన్న కోడళ్ళు

విశాఖపట్నం, ఏప్రిల్ 22, మేజర్‌న్యూస్: ఎన్నికలు సమీపిస్తుండడంతో అభ్యర్థుల్లో జోష్ పెరుగుతోంది. ముఖ్యంగా తమ ప్రాణాల్ని ఒడ్డి రాజకీయ నేతలు తమ విజయం కోసం 24గంటలూ పని చేస్తున్నారు. ఇతర సమయాల్లో కుటుంబ సభ్యులు వివిధ ప్రాంతాల్లో స్థిరపడినప్పటికీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఫ్యామిలీ మాత్రం ఇప్పుడు ప్రచారానికి మాత్రం సిద్ధమైపోయింది. సకుటుంబ సపరివార సమేతంగా అన్నట్టు ఇంటందరూ ఇంటింటికీ వెళ్లి తమ వాళ్లను గెలిపించాలని అభ్యర్థిస్తుండడం విశేషం. అభ్యర్థి ప్రచారం ఎలా ఉన్నా వారి మిగతా 2లో



విశాఖ పశ్చిమలో ప్రచారం చేస్తున్న ఆదారి సతీమణి మాలతి



విశాఖ దక్షిణంలో ప్రచారం చేస్తున్న వాసుపల్లి కోడలు

# భీమిలిలో 'ముత్తంశెట్టి' ప్రచార జోరు!

**మండలాల్లో ఫ్యాను హెూరు -అభివృద్ధి దిక్సూచి గెలుపే లక్ష్యమంటున్న క్యాడర్**

(మేజర్‌న్యూస్-విశాఖపట్నం)



నువ్వా నేనా అన్నట్టు జరుగుతున్న భీమిలి అసెంబ్లీ ఎన్నికల పోరులో ముత్తంశెట్టి ప్రచారం జోరందుకుంది. ఈ నియోజక వర్గంలో గత ఎన్నికల్లో పోటీ చేసినప్పటి నుంచీ తన ముద్ర చూపిస్తున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఇప్పుడు ఆ నియోజక వర్గంలో తనకంటూ ఓ ఉన్నత నాయకత్వాన్ని తయారు చేసుకున్నారు. ఆ నాయకత్వం ఆధ్వర్యంలోనే ఈ ఎన్నికలకు వెళ్లడంతో ప్రత్యర్థులకు ధీటుగా ప్రచారాస్త్రాలను సంధిసున్నారు. గతంలో ఇదే నియోజక వర్గం నుంచి పర్యాటక మంత్రిగా సేవలందించిన ఈయన ప్రతీ గ్రామంలోనూ తన ప్రత్యేకతను చాటుకుంటూనే ఉన్నారు. ఇప్పుడదే ఆయనకు వరాల మూటయ్యింది. చాపకింద నీరులా అందరికీ చేరువయ్యారు. ఆయన నడుస్తుంటే వందలాది మంది ఆయన వెంట పరుగులు పెడుతూ ఫ్యాన్ గాలికి తిరుగులేదని చెబుతున్నారు. తాజాగా సీఎం జగన్ చేపట్టిన యాత్ర కూడా కలసి రావడంతో నియోజక వర్గంలో వైసీపీ ప్రచార జోరు ఊపందుకుంది. టీడీపీ నేతలను వైసీపీలోకి ఆహ్వానించడంలో ఆయన ముందు వరుసలో ఉన్నారు. ఈ నియోజక వర్గంపై పూర్తి పట్టు సాధించిన ముత్తంశెట్టి అన్ని గ్రామాలను కలియతిరిగేయడమే కాకుండా ప్రతీ గ్రామంలోనూ తన అనుచరులతో నిత్యం టచ్‌లో ఉంటున్నారు. గ్రామాల్లో ప్రత్యర్థులు ఎలాంటి కార్యక్రమం చేపట్టినా ఇట్టే పట్టేసే వైసీపీ బలగాన్ని కనుసన్నల్లో పెట్టుకుని వారికి ధీటుగా రాజకీయాలు చేయడంలో సిద్ధహస్తునిగా పేర్గాంచారు. సుధీర్ఘ కాలంగా విశాఖ జిల్లాలో రాజకీయాలు చేస్తున్న ముత్తంశెట్టి కి ప్రచార కార్యక్రమాల్లో కుమార్తె ప్రియాంక, భార్య జ్ఞానేశ్వరి , కుమారుడు వెంకట శివ సందేశ్‌లు సహకరిస్తున్నారు. కుమార్తె కూడా రాజకీయాల్లో రాణించి జీవీఎంసీ కార్పోరేటర్‌గా వ్యవహరిస్తున్నారు. భీమిలి నియోజక వర్గంతో ముత్తంశెట్టికి గత కొన్నేళ్లుగా పరిచయం ఉంది. ఆ పరిచయంతోనే గత ఎన్నికల్లో సునాయాసంగా విజయం సాధించి మంత్రి మిగతా 2లో

# అనకాపల్లిలో సైకిల్

**కూటమి పేరుతో కనరుమరుగైన గుర్తు -నైరాశ్యంలో తెలుగు తమ్ముళ్లు**
**తమ్ముళ్ళపై జోకులేసుకుంటున్న గాలాసు పార్టీ నాయకులు**

అనకాపల్లి, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: సుమారు నలభై ఏళ్లుగా అనకాపల్లిలో ఒక వెలుగు వెలిగి చక్రం తిప్పిన తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీ గుర్తు సైకిల్ నేడు ఎన్నికల్లో అనకాపల్లిలో కనుమరుగైంది. తెలుగు దేశం పార్టీ కంచుకోటగా అనకాపల్లి నియోజకవర్గం 2004 వ సంవత్సరం వరకు కొనసాగింది. ఆ తరువాత కూడా గట్టిగానే క్యాడర్ నిలబడి 2014 ఎన్నికల్లో పీలా గోవింద సత్యనారాయణ ఎంఎల్ఏగా వైఎస్ఆర్సీపీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ పై సుమారు 23 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2019 ఎన్నికల్లో కూడా వైఎస్ఆర్సీపీ గెలుపొందినప్పటికీ అనకాపల్లిలో టీడీపి తన క్యాడర్తో గట్టి పోటీనే ఇచ్చింది. అంతటి పోటీ ఇచ్చిన టీడీపీను, ఆ పార్టీ గుర్తు సైకిల్ ను కూటమి పేరుతో అనకాపల్లిలో భూస్థాపితం చేసేసారు. ఇంకేముంది చేసేదేమీ లేక తెలుగు తమ్ముళ్లు అందరూ కలిసికలవక ఇష్టం లేకుండానే గలాసు గుర్తుకు ఓటేయ్యండి అంటూ ప్రచా రాలు చేయాల్సివచ్చింది. అయినప్పటికీ కొంత మంది నిజమైన టీడీపి కార్యకర్తలు, ఓల్డ్ ఎన్టీఆర్ అభిమానులు ప్రచారాలకు దూరంగానే ఉంటున్నారు అనుకోండి అది జగమెరిగిన సత్యం. ఇది చాలదు అన్నట్టు కూటమి అభ్యర్థిని గెలిపిస్తే చంద్రబాబు సీఎం అవుతాడం టూ తెలుగు మిగతా 2లో

# దక్షిణంలో కూటమి ప్రచారం

**- జబర్దస్త్ నటుడు హైపర్ ఆది కోసం ఎగబడ్డ జనం**
**-ప్రచారంలో పాల్గొన్న శ్రీభరత్, వంశీ -చందకవీధి, దిబ్బలపాలెం, ప్రకాశరావు పేటలో ప్రచారం -పాలన మారాలి.. కూటమి రావాలంటూ నినాదాలు -జగన్ రెడ్డిపై వ్యంగ్యాస్త్రాలు సంధించిన హైపర్ ఆది**

విశాఖపట్నం, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్ : కూటమి అభ్యర్థుల ప్రచారంతో దక్షిణ నియోజక వర్గంలో రాజకీయ వేడి రాజుకుంది. శుక్రవారం టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులతో 29వ వార్డులో చందక వీధి సాయిబాబా ఆలయ ప్రాంగణం నుంచి ప్రచారం ప్రారభమైంది. జబర్దస్త్ నటుడు హైపర్ ఆది కోసం దక్షిణ నియోజక వర్గ ప్రజలు ఎగబడ్డారు. హైపర్ ఆదితో ఫోటోలు దిగేందుకు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో ప్రచారం మరింత జోరుగా సాగింది. హైపర్ ఆది సీఎం జగన్‌పై చేసిన ఆరోపణలకు ప్రజల నుంచి విశేష స్పందన కనిపించింది. హైపర్ ఆది ప్రత్యేక ఆకర్షణగా మిగతా 2లో



# సీఎంకు ధన్యవాదాలు

**ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ**



అనకాపల్లి, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగస్తులకు చెల్లించవలసిన బకాయిలను శుక్రవారం చెల్లించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రభుత్వ ఉద్యోగుల తర పున ప్రత్యేక ధన్య వా దాలు తెలుపుతున్నామని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జిపిఎఫ్ ఏపీ జిఎల్ఐ నుంచి 2021-22, 2022-23 సంవత్సరాలకు సంబంధించిన బకాయిలు అనగా ఈ ఏడాది మార్చి నెల వరకు బకాయిపడ్డ సరెండర్ లీవ్ మొత్తాలను వారికి రిలీజ్ చేయడం జరిగిందని అన్నారు. దీంతో ప్రభుత్వ ఉద్యోగుల అందరూ మిగతా 2లో

# అచ్చియ్యపేటలో దాహం కేకలు

**కుళాయిలు వేయించండి మహా ప్రభో -నెల రోజులుగా తాగు నీటికి అవస్థలు -ఎండా కాలంలో తప్పని నీటి కష్టాలు**



అనకాపల్లి, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలంలోని సుందరయ్య పేట పంచాయతీ శివారు అచ్చియ్యపేట గ్రామంలో దాహం కేకలు అర్తనాథాలుగా వినిపిస్తున్నాయి. సుమారు నెల రోజులుగా పంచాయతీ కొలాయిలు లేక తాగు నీటి కోసం అభ్యర్థిస్తున్నా అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదంటూ గ్రామస్తులు ఆరోపించారు. ఎండ తీవ్రంగా విజృంభిస్తున్నప్పటికీ గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాల్సిన నాయకులు పట్టించుకోవడం లేదని, మా దాహం తీర్చలేని నాయకులు ఓట్లు ఎలా అడుగుతారని స్థానికులు మండి పడుతున్నారు. తాగడానికి చుక్క నీరు లేక అవస్థలు పడుతున్నామని కుళాయిలు వేయించాలని అడుగుతున్నా ఇదిగో... రేపు.. మాపు అంటూ అధికార పార్టీ నాయకులు మాటలు దాటవేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం మిగతా 2లో

# అభివృద్ధిపై చర్చకు సిద్ధం

**1200 కోట్లతో రోడ్లు, విద్యా వైద్య రంగాల అభివృద్ధి -సంక్షేమ పథకాల అమలుతీరు విపక్షాలకు కనిపించడం లేదా -పత్రికలు జర నిజాలు ప్రచురించండి**
**సాలూరు ఎమ్మెల్యే రాజన్న దొర**

సాలూరు, ఏప్రిల్ 26 మేజర్ న్యూస్.. పత్రికారంగం విలువైనదని సమాజానికి మేలు చేసే సందేశాలను పంపించి గుర్తింపు పొందాలని కొన్ని పత్రికలు పనిగట్టుకుని వాస్తవాలను పక్కనపెట్టి అసంబంధ వార్తలను ప్రముఖంగా ప్రచురిస్తున్నారని తన విషయంలో అభివృద్ధి నీతి నిజాయితీలకు ఎక్కడైనా చర్చికి సిద్ధమని అది ఎవరైనా సరే తనకు ఇబ్బంది లేదని సాలూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే పీడిక రాజన్న దొర సవాల్ విసిరారు. తన రాజకీయ చరిత్రలో అవినీతి ఆరోపణలకు అవకాశం లేదని నిష్కలంక రాజకీయ నాయకునిగా అన్ని వర్గాలకు సమన్యాయం చేశానని అలా కాదని ఆరోపణలు చేస్తే నిరూపించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు అంశాలపై స్పష్టతనిచ్చారు. గత పాలనలో 1200 కోట్ల రూపాయలతో రహదారులు విద్య



వైద్య వ్యవసాయ రంగాలకు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. మారుమూల గిరి శిఖర గ్రామాలకు సైతం అవసరమైన చోట కాణాలు రోడ్లు వేయటం జరిగిందని పట్టణ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం విపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇంతవరకు దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి అందించని మిగతా 2లో

# నవరత్నాల పేరిట మోసం

**దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష**




పలాస /మందస ఏప్రిల్, 26,మేజర్‌న్యూస్: పలాస నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష మాట్లాడుతూనవరత్నాలు పేరిట సీఎం జగన్ ప్రజలకు మోసం చేశారని అన్నారు. ఆమె స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ.. గడచిన ఐదేళ్లలో రెండు లక్షల కోట్ల మద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే అమ్మి రూ.40 వేల కోట్లు దోచుకొని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిందని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వడంలో వైసీపీలు విఫలమయ్యా యన్నారు.నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సాధ్యమని ప్రచారంలో అన్నారు.

## నేడు పాడేరులో వైఎస్
# షర్మిల పర్యటన..



పాడేరు, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల రెడ్డి అల్లూరి జిల్లా పాడేరు, అరుకు అసెంబ్లీ నియోజకవర్గాలలో పర్యటిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ పాడేరు అసెంబ్లీ అభ్యర్థి శతక బుల్లి బాబు తెలిపారు.ఎన్నికల ప్రచారం ఆమె శనివారం సాయంత్రం 4 గంటల సమయం లో పాడేరు పట్టణంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమం లో పాల్గొంటారని తెలిపారు. అనంతరం అరకు అసెంబ్లీ నియోజకవర్గంలో సాయంత్రం ఐదు గంటలకు అరకు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శెట్టి గంగాధర స్వామి తరపున ప్రచారం నిర్వహిస్తారని అన్నారు.రాత్రి అరకు లో బస చేస్తారని అన్నారు. షర్మిల ఎన్నికల ప్రచార కార్యక్రమం విజయవంతం చేయాలని నాయకులు కార్యకర్తలకు అభిమానులకు ఆయన కోరారు.

# వైసీపీకీ ముస్లింల మద్దతు కీలకం

**35వ వార్డు మసీదుల్లో అభ్యర్ధించిన బొత్స ఝాన్సీ, వాసుపల్లి**



విశాఘట్నం, ఏప్రిల్ 24 మేజర్ న్యూస్:వచ్చే ఎన్నికల్లో వైసీపీకి మద్దతు కోరుతూ 35 వ వార్డు మసీదులో ముస్లిం యువత, పెద్దలను విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ తో కలిసి దక్షిణ నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ కలిసి అభ్యర్థించారు. 35వ వార్డు రామకృష్ణ థియేటర్ సమీపంలో శుక్రవారం ఆజాం రిజర్వ్ లైన్ మసీదు, కుర్భాన్ మసీద్ లో జరిగిన నమాజ్ అనంతరం మిగతా 2లో

# గిరిజన పల్లెల్లో మహిళా బౌన్సర్ల సందడి

**కొత్తపల్లి గీత ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణ -జనం తాకిడితో గీతకు రక్షణ**

అరకు,ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:అరకు బీజేపీ ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత విశేష ఆదరణ లభిస్తోంది. ఆమె ఏం చేసినా విశేషమే అన్నట్టు గిరిజనం ఆసక్తిగా చూస్తున్నారు. గీతమ్మ ప్రచారానికి భారీగా ఆదరణ లభిస్తుండడంతో మహిళా బౌన్సర్లను ఏర్పాటు చేసుకున్నారు. గిరిజన గ్రామాల్లో సెలబ్రెటీల మాదిరి మహిళా బౌన్సర్లతో రక్షణ కల్పిస్తుండడంతో ఇది కూడా ఒకింత ఆసక్తిగానే వాళ్లకు కనిపిస్తోంది. సాధారణంగా ఎవరైనా కండలు తిరిగిన పురుషులనే ఎవరైనా మిగతా 2లో



# పశ్చిమ ప్రజల చూపు - ఆడారి వైపు

**మారుతున్న సమీకరణాలు -మార్పు కోరుంటున్న ఓటరు**
**జన నేత ఆనంద్ కే మద్దతు అంటున్న పశ్చిమ వాసులు**



2లో

## మరోసారి మోసపోవడానికి
# ప్రజలు సిద్ధం గా లేరు

**గులకరాయి డ్రామాకు గుణపాఠం గ్యారెంటీలి**
**౧-భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు**



2లో

## భీమిలిలో అభివృద్ధి సంక్షేమం
# నాకు రెండు కళ్ళు



2లో

## 12వ వార్డు టిడిపి ప్రచారంలో
# వృద్ధుడు మృతి



ఆరిలోవ, ఏప్రిల్ 26, (మేజర్ న్యూస్ )ఎన్నికలు సమీపిస్తున్న వేళ విశాఖ తూర్పు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే, అభ్యర్థి వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలు తో ప్రచారాలు జోరుగా కొనసాగిస్తున్నారు. ఈ మేరకు 12వ వార్డు టిడిపి ఇన్చార్జులు, నాయకులు స్థానిక ప్రజల ను తీవ్రంగా మండే ఎండలలో చిన్నపిల్లల దగ్గర నుండి వృద్ధుల వరకు పార్టీ జెండాల ను మోయించి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. జండా మోస్తే డబ్బులు వస్తాయని ఆశతో వృద్ధులు కూడా ప్రచారంలో పాల్గొని ప్రాణాలు కోల్పోతున్నారు. వివరాల్లోకి వెళితే 12వ వార్డు పెదగదిలి శివాలయం ప్రాంతంలో శుక్రవారం (78 ) సంవత్సరాల వేగిరెడ్డి సోము మిగతా 2లో

## అనకాపల్లి జిల్లాలో పార్లమెంటుకు
# 22 నామినేషన్లు చెల్లుబాటు

**-3 నామినేషన్లు తిరస్కరణ**

అనకాపల్లి ఏప్రిల్ 26 న్యూస్ ప్రతినిధినెంబరు 5 అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం లోక్ సభకు పోటీ చేయుటకు 25 మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా ఈరోజు నిర్వహించిన స్క్రూట్ ని అనంతరం 22 నామినేషన్లు చెల్లుబాటు కాగా ముగ్గురి నామినేషన్లు తిరస్కరించబడ్డాయని ఎన్నికల అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు కాగా స్క్రూటీనీలో

**తిరస్కరించబడిన నామినేషన్లు**

వివరాలు ఇలా ఉన్నాయి బీశెట్టి వెంకట సత్యవతి అభ్యర్థిగా వైఎస్సార్సీపీ పార్టీ నుండి పోటీ చేసినందున మరియు ప్రధాన అభ్యర్థి అయిన బూడి ముత్యాల నాయుడు నామినేషన్ అంగీకరించినందున బీసెట్టి వెంకట సత్యవతి నామినేషన్ పత్రములు తిరస్కరించారు. మరో అభ్యర్థి సి ఆర్ శ్రీదేవి బిజెపి నుండి నామినేషన్ వేయగా బిజెపి పార్టీ నుండి పోటీ చేసినందున మరియు ప్రధాన అభ్యర్థి అయిన సీఎం రమేష్ నామినేషన్ అంగీకరించి నందున శ్రీదేవి నామినేషన్ మిగతా 2లో

సూర్య
విశాఖపట్నం, శనివారం 27 ఏప్రిల్ 2024

# సకుటుంబ సపరివార సమేతంగా..!

## అనకాపల్లి జిల్లాలో పార్లమెంటుకు 22 నామినేషన్లు చెల్లుబాటు.

(మొదటి పేజీ తరువాయి)

పత్రములు తిరస్కరించారు. ఇక 3వ అభ్యర్థి రమేష్ నాయుడు గొల్లవిల్లి నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ పత్రాలు ఇచ్చినప్పటికీ ఈ పార్టీ గుర్తింపు పొందిన పార్టీ కానందున ఇతనిని 10 మంది ప్రతిపాదకులు ప్రతిపాదించాలి కానీ ఈయన ఒక ప్రతిపాదకుని నామినేషన్ పత్రాలు దాఖలు చేసినందున ఇతని నామినేషన్ పత్రము తిరస్కరించబడినది. మిగిలిన 22 కూడా నామినేషన్ సక్రమంగా ఉన్నట్లు అధికారులు ప్రకటించారు.

## 12వ వార్డు టిడిపి ప్రచారంలో వృద్ధుడు మృతి

(మొదటి పేజీ తరువాయి)

నాయుడు (వృద్ధుడి) కి డబ్బులు ఆశ చూపించి ఎండల లో ఆ పార్టీ నాయకుడు తెలుగుదేశం జెండా మోయించి ప్రాణాలు కోల్పోయేలా చేశారు. వెంటనే అతనను ఆ పార్టీ నాయకుడు హుటాహుటిన విమ్స్ హాస్పిటల్ కి తరలించే లోగా ప్రాణాలు వదిలేశారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పార్టీ నాయకుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఇటువంటి వారిపై కఠిన చర్యపట్టాలని పలువురు కోరారు.

## పశ్చిమ ప్రజల చూపు - ఆడారి వైపు

విశాఖపట్నం, ఏప్రిల్ 25: పశ్చిమ నియోజకవర్గంలో రోజు రోజుకీ ఆడారి కి క్రేజ్ పెరుగుతోంది. ఆయన వైపే అందరి చూపులు కనిపిస్తున్నాయి. అడారితోనే అభివృద్ధి కనిపిస్తుందని నమ్ముతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ఎన్నికల సమయం దగ్గరవుతున్న నేపథ్యంలో ఓటరు నాడి వైసీపీ కి అనుకూలంగా మారుతోంది. ఆనంద్ కుమార్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రజల్లో సానుకూలత పెంచు తోంది. రోజు రోజుకీ రాజకీయ సమీకరణాలు మారుతున్న పశ్చిమ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. జన నేతకే మద్దతు పలుకుతున్నారు. ఆడారి ప్రచారంలో ఎటు చూసినా, జన సందోహమే. జనం బ్రహ్మరథం పడుతున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే, ఆనంద్ కి పశ్చిమలో అభిమానం పెరిగిందని చెప్పవచ్చు. గత రెండున్నరేళ్ల గా ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న తీరు ప్రజల్లో అనుకూలతను పెంచింది. నిరాడంబరుడు, నిస్వార్థపరుడు, మంచికి మారు పేరు గా నిలుస్తున్న ఆనంద్ అంటే ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. 10 ఏళ్ల పాటు ఎమ్మెల్యే గా ఉన్న ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే గణబాబు నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నది ప్రజల్లో నాటుకుపోవడంతో ఈ సారి ఆడారి గెలుపు ఖాయమని వైసీపీ శ్రేణులు అంటున్నాయి.ˉ˜=

**క్షేత్ర స్థాయిలో :**

పశ్చిమ నియోజకవర్గం 14 వార్డుల పరిధి. ఆయా వార్డుల్లో వైసీపీకి గట్టి నాయకత్వం ఉంది. అలాగే సుసిక్షతులైన కార్యకర్తలు వున్నారు. వీరంతా పార్టీకోసం రాత్రింబవళ్ళు కష్టపడే తత్వం కలిగిన వారు. దీనితో పశ్చిమలో వైసీపీ విజయదుందుభి మోగించడం తధ్యమని విశ్లేషకులు అంటున్నారు. ప్రతి ఇంటిని వదలకుండా, పలు దఫాలు వెళ్తూ ఓటును అభర్ధిస్తుండగా, ప్రజల నుంచి కూడా అనూహ్య స్పందన వస్తోంది. ఓటర్ల నుంచి వస్తున్న సానుకూలత కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతోంది.

**మంచితనమే ఆయుధం :**

ఆడారి ఆనంద్ కుమార్... పాడిపరిశ్రమ అభివృద్ధికి అవిరళ కృషి జరిపి, ఎంతోమందికి ఉపాధి కల్పించిన ఆడారి తులసీ రావు తనయుడు. తండ్రి లానే సేవా భావం కలిగిన ఆనంద్ రెండున్నరేళ్ళ క్రితం పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి నియోజకవర్గం వర్గం అభివృద్ధికి పాటుపడ్డారు. అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. నేరుగా ప్రజల వద్దకే వెళ్లి వాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుంటూ, వారికి ఇతోధిక సేవలు అందించిన ఘనత ఆనంద్ కే చెల్లుతుంది. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన నాటి నుంచి దగ్గరగా చూసిన ప్రజలు ఆయన మంచితనం తెలుసుకున్నారు. ఇదే ఆనంద్ కి ప్లస్ పాయింట్ అయింది.

**ఫ్యాన్ వేవ్ :** పశ్చిమ నియోజకవర్గంలో ఫ్యాన్ వేవ్ కనిపిస్తోంది. ప్రచారంలో దూసుకుపోతున్న ఆడారి కుటుంబానికి ప్రజలు ఇస్తున్న మద్దతు విజయానికి చేరువ చేస్తోంది. ప్రజల నుంచి వస్తున్న ఆదరణ రోజురోజుకీ పెరుగుతోంది. వైసీపీకి మద్దతు పెరుగుతుండడంతో గెలుపు తధ్యమని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## గిరిజన పల్లేల్లో మహిళా బౌన్సర్లు సందడి

(మొదటి పేజీ తరువాయి)

బౌన్సర్లగా ఏర్పాటు చేసుకుంటారు. అయితే కొత్తపల్లి గీత మాత్రం మహిళాభివృద్ధి, మహిళా సంక్షేమం కోసం ఆలోచిస్తూనే మహిళలకు ఒకింత ఉపాధి కల్పించేలా లేడీ బౌన్సర్లను పెట్టుకోవడంపై అన్నివర్గాలు హర్షిస్తున్నాయి. తమ ప్రాంతాల్లో గతంలో ఎప్పుడు కన్పించని ఈ లేడీ బౌన్సర్లను గిరిజనులు వింతగా చూస్తున్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో కూడా కొత్తపల్లి గీత ప్రచారంలో పాల్గొనడంతో రక్షణగా గీత ఈ బౌన్సర్లను ఏర్పాటు చేసుకున్నారు.

## వైసీపీకీ ముస్లింల మద్దతు కీలకం

(మొదటి పేజీ తరువాయి)

బయటకు వచ్చిన ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరించి మద్దతు కోరారు. ఈ సందర్భంగా బొత్స ఝాన్సీ, వాసుపల్లి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గడిచిన ఐదేళ్లలో ముస్లింల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అంతేకాకుండా అన్ని రకాల పదవులలో ఉద్యోగాలలో సముచిత స్థానం కల్పించారన్నారు. ఈ ఎన్నికల్లో మన జగన్మోహన్ రెడ్డి ని మరొక్కసారి ముఖ్యమంత్రి చేయాలని కావున ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ముస్లిం సోదరుల అత్యధిక శాతం వైసీపీకి మద్దతుగా ఉన్నారనీ బొత్స ఝాన్సీ వాసుపల్లి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దక్షణ నియోజకవర్గం ఎన్నికల పరిశీలికలు ద్రోణం రాజుశ్రీ వాత్సవ్, డాక్టర్ జహీర్ అహ్మద్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు ముజీబ్ ఖాన్, 35వ వార్డు అధ్యక్షుడు ఆలుపున కనక రెడ్డి, ఆది విష్ణు రెడ్డి, వాసర్ల సుబ్రహ్మణ్యం, ముస్లిం మైనార్టీ పెద్దలు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ పార్లమెంటు స్థానంలో 33 నామినేషన్లకు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

సాధారణ పరిశీలకులు అమిత్ శర్మ, పోలీసు పరిశీలకులు అమిత్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆర్.వో., జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో శుక్రవారం నామినేషన్ల పరిశీలనా ప్రక్రియను నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన ఈ ప్రక్రియలో ఒక్కో నామినేషన పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి చర్యలు తీసుకున్నారు. అఫడవిట్ పత్రంలో సంతకం చేయని కారణంగా స్వతంత్ర అభ్యర్థి మెహబూబ్ సుభాన్ నామినేషన్ను తిరస్కరిస్తున్నట్లు ఆర్.వో. ప్రకటించారు. ఫార్మాట్ ప్రకారం దరఖాస్తు సమర్పించ లేనందున స్వతంత్ర అభ్యర్థి వియ్యపు గంగరాజు నామినేషన్, జై భీంరావు భారత్ పార్టీ అభ్యర్థిని నక్క నమ్మిగ్రేస్ నామినేషన్లను తిరస్కరిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే తెదేపా, వైకాపా ప్రధాన అభ్యర్థులకు ప్రత్యామ్నాయంగా(%ాబఎర్తిబ్వ%గా) వేసిన మతుకుమిల్లి తేజశ్విని, బొత్స అనూషల నామినేషన్లను తిరస్కరిస్తున్నట్లు ఆర్.వో. స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా బ్లూ ఇండియా పార్టీ తరఫున మురాల అరుణశ్రీ, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి దేవర శంకర్ వేసిన నామినేషన్లలో ఫాం-ఎ, ఫాం-బి పత్రాలు సరిగ్గా లేని కారణంగా ప్రపోజల్స్ సంతకాలను పరిగణనలోకి తీసుకొని స్వతంత్ర అభ్యర్థులుగా గుర్తించి ఆర్.వో. ఆమోదం తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పట్టపగలు రాజా రమేష్ పత్రాల్లో ప్రపోజల్స్ సంతకాలన్నీ ఒకేలా ఉండటంతో ఆర్.వో. అభ్యంతరం వ్యక్తం చేసి సంబంధిత అభ్యర్థిని వివరణ కోరారు. సంతృప్తి చెందని ఆర్.వో. సంబంధిత సంతకాల ధృవీకరణపై విచారణ చేపట్టి శుక్రవారం సాయంత్రం తిరస్కరించారు

---

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబ సభ్యులు రోడ్డు బయటకు వచ్చి ఓటర్లతో ముచ్చట్లు పెట్టడం విశేషం. అదే విధంగా నామినేషన్ల సమయంలోనూ అభ్యర్థులు ఓ సెట్ పత్రాలు సమర్పిస్తుంటే..అభ్యర్థుల తరపున రెండో సెట్ మాత్రం వారి కుటుంబ సభ్యులే దాఖలు చేస్తున్నారు. విశాఖ పార్లమెంట్ పరిధిలో దాదాపు అన్ని రాజకీయ పార్టీలూ ఇప్పుడు తమ కుటుంబ సభ్యుల్ని రంగంలోకి దించి ఓట్లు అభ్యర్థిస్తున్నారు.



దక్షిణంలో ప్రచారం చేస్తున్న వంశీకృష్ణ సతీమణి

ముందు వరుసలో ఆడారి

విశాఖ పశ్చిమ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ ఈ విషయంలో కాస్త హుషారుగా ఉన్నట్టు చెప్పొచ్చు. ఆడారితో పాటు ఆయన సోదరి, యలమంచిలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిల్లా రమా కుమారితో పాటు ఆనంద్ సతీమణి కూడా ఇంటింటి ప్రచారం చేపట్టారు. అదే విధంగా గాజువాకలోని గుడివాడ అమర్ సతీమణి, ఆయన తల్లి నాగమణి ప్రచారం నిర్వహిస్తున్నారు. భీమిలిలో ఓ వైపు అవంతి శ్రీనివాసరావు కుమారుడు, కుమార్తెతో పాటు మరోవైపు ఆయన అల్లుడు శ్రావణ్ కూడా ఎన్నికల ప్రక్రియలో తలమునకలయ్యారు. గంటా శ్రీనివాసరావు, ఆయన సతీమణి శారద, కుమార్తె, కుమారుడు రవితేజ ఎన్నికల ఓట్లు అభ్యర్థిస్తున్నారు. విశాఖ తూర్పులో వెలగపూడి రామకృష్ణ బాబు ఆయన సతీమణి సుజన తిరుగుతున్నారు. దక్షిణంలో వాసుపల్లి సతీమణి, ఆయన తనయులు, వంశీకృష్ణ, ఆయన కుటుంబీకులు ఎన్నికల ప్రచారంలో బిజీ అయిపోయారు. ఉత్తర నియోజకవర్గానికి సంబంధించి కేకే రాజు ఆయన కుటుంబీకులు బిజీగా ఉండగా, విష్ణుకుమార్ రాజు కుటుంబ సభ్యులు కూడా ప్రచారంలోకి దిగనున్నట్టు తెలిసింది. మరో వైపు జైభారత్ నేషనల్ పార్టీ తరఫున వీవీ లక్ష్మీనారాయణ, ఆయన సతీమణి నిత్యం తిరుగుతున్నారు. ఎంపీ అభ్యర్థి బొత్స ర%ఝ%్నీ కుమారుడు సందీప్, భర్త సత్తిబాబు, కుమార్తె అనూష ఇప్పటికే రంగంలో ఉన్నారు. అదే విధంగా భరత్ సతీమణితో కలిసి సోమవారం నామినేషన్ ప్రక్రియల్లో పాల్గొన్నారు. మరోవైపు ఎస్‌కోటలోనూ అదే పరిస్థితి ఉంది. మొత్తానికి ఈ విధంగాన్కైనా అభ్యర్థుల కుటుంబీకుల్ని చూడగలుగుతున్నామని, ఎన్నికల్లో విజయం సాధించాక కనీసం తమ ఇంటి



భీమిలిలో ప్రచారం చేస్తున్న గంటా తనయుడు

## అనకాపల్లిలో సైకిల్

(మొదటి పేజీ తరువాయి)

తమ్ముళ్లుకు గలాసువల వేసినప్పటికీ అనకాపల్లిలో చక్రం తిప్పేది మాత్రం మనం కాదు కదా అనేది తమ్ముడుల పాయింట్. ఇది కరెక్టే. దీంతో జనసేన కార్యకర్తల నుంచి నాయకుల వరకు తమ్ముళ్ళని చూసి జోకు లేసుకుంటున్నారని బోగట్టా?. జన సైనికుల సెటైర్లకు తెలుగు తమ్ముళ్లకు రోమాలు పోడుచుకుంటున్నాయని, పేరుకు తమ్ముళ్లు అయినా గాని వయస్సులో పెద్ద వారు కావడంతో సర్దుకుపోతున్నారని తెలిసింది. జనసేన పార్టీలో కొణతాల రామకృష్ణ చేరక ముందు ఉన్నవారంతా దాదాపు యూత్ కావడం కొణతాల చేరిన తర్వాత సీనియర్లందరూ వచ్చి ఆ పార్టీలో అజమాయిషీ చేయడం, దానికి తోడు కూటమి పేరుతో మరో రెండు పార్టీ నాయకులు కూడా అజమాయిషీ చేస్తున్నారని ఇది నచ్చక చాల మంది జన సైనికులు గుర్రుగా ఉన్నారని బోగట్టా. గతంలో మంత్రిగా కొణతాల రామకృష్ణ హయాంలో ఇప్పుడున్న తెలుగు తమ్ముళ్ళ పైనే కోకొల్లలుగా పోలీసు కేసులతో నానా సంఖలు నాకించిన వ్యక్తికే నేడు ఓటు వెయ్యండి అంటూ నిస్సిగ్గుగా కేడర్ ఎలా అభ్యర్థిస్తారో వారికే తెలియాలి. అందుకేనేమో నిజమైన తెలుగు తమ్ముళ్లు ప్రచారాలకు దూరంగా ఉంటున్నారు కాబోలు?. తన సొంత కుటుంబ సభ్యుల మెప్పుకోసం వియ్యంకుడైన పీలా గోవింద్ లాంటి నాయకులు కొణతాలకు సపోర్టుగా తలొగ్గినప్పటికీ క్యాడర్ మాత్రం ససేమీరా అనడం విశేషం. టీడీపిలో గ్రూపుల పుణ్యమా అంటూ ఒకరు పోతే మరొకరు రా.. రా..తమ్ముడు అంటూ పిలుస్తున్నారని మనసొప్పక వెళ్ళినప్పటికీ మా కుటుంబ సభ్యులుగా జనసేన పార్టీ అభ్యర్థిని మేమేలాగా అంగీకరిస్తామంటూ తమ్ముళ్లు మండి పడుతున్నారు! దీంతో అనకాపల్లిలో కూటమి అభ్యర్థి కొణతాల కు టీడీపి కేడర్ మద్దతు పై సందిగ్ధం ఏర్పడినట్లు అయ్యిందని విశ్వసనీయ వర్గాల సమాచారం?

## అభివృద్ధిపై చర్చకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

విధంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమల్లోకి తీసుకువచ్చి దిక్సూచిగా నిలిచారని అన్నారు. కరోనా కష్టకాలంలో కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఆలోచించకుండా పథకాల అమలకు పెద్దపీట వేశారని నెల ఒకటో తారీకు వచ్చిందంటే వృద్ధులు వితంతువులు వికలాంగులు జగనన్న ఇచ్చే పెన్షన్ల కోసం ఎదురుచూసే పరిస్థితి ఇప్పటికీ అందరికీ తెలిసిందేనని అన్నారు. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలకు రుణమాఫీ అని రైతులకు పూర్తి రుణమాఫీ అని మభ్యపెట్టారని చేశారా

లేదా అని ప్రశ్నించుకోవాలని మరో మారు నిరుద్యోగ భృతి అంటూ యువతకు గాలం వేసే పనిలో పడ్డారని గత పాలనలో ఇచ్చిన హామీపై ఏం చేశారని ప్రశ్నించారు. మూడు పార్టీలు కలిసి మోసాలకు తెగబడి అసత్య ఆరోపణలు చేస్తూ లేనిపోని హామీలు గుప్పిస్తూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నాయని ప్రజలంతా అప్రమత్తంగా ఉండి వారికి బుద్ధి చెప్పాలని రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగన్మోహన్ రెడ్డికి అత్యధిక మెజారిటీ తెప్పించాలని అలాగే ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని వినయంగా అభ్యర్థించారు.

## చంద్రబాబుతోనే మనందరి భవిష్యత్-కూటమి అభ్యర్థి అనిత

నక్కపల్లి(మేజర్ న్యూస్) మండలంలోని చిన్నవెదుళ్ళ పాలెం, పెద వెదుళ్లపాలెం గ్రామాల్లో పాయకరావుపేట నియోజకవర్గ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి వంగలపూడి అనిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శుక్రవారం వెదుళ్లపాలెం గ్రామంలో నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు భారీగా పాల్గొని అనితమ్మకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ చంద్రబాబుతో మనందరి భవిష్యత్ అని అన్నారు. వెదుళ్లపాలెం గ్రామంలో అనిత ఇంటింటికి తిరుగుతూ కనీస సౌకర్యాలు లేక వారు పడుతున్న కష్టాలను తెలుసుకొని మన ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన వెంటనే అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గ్రామానికి కావలసిన అవసరాలను తీర్చేలా చర్యలు తీసుకుంటానని , సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని హామీ ఇస్తూ కరపత్రాలను అందజేశారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశం పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి మన నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, పాపారావు,లక్ష్మణరావు, జనసేన నాయకులు ఆకెటి గోవిందు,తదితరులు పాల్గొన్నారు



## ఎస్ ఎస్ సి టీం ఎన్నికల తనిఖీలు పనితీరు బాగుంది



గాజువాక, మేజర్ న్యూస్:ఎన్నికలలో భాగంగా ఎస్ఎస్ సి టీం వై జంక్షన్ కూడలి లో తనకి పాయింట్ ఏర్పాటు చేశారు . స్టేట్ ఎన్నికల అబ్జర్వేషన్ ఐ ఆర్ ఎస్ అధికారిని తనిఖీ . ఈ తనిఖీలో విధులను నిర్వర్తిస్తున్న టీం లీడర్ , రెవెన్యూ ఆఫీసర్ సిహెచ్ రామనారాయణ ఆధ్వర్యంలో వై జంక్షన్ కూడలి లో వాహనాలను తనిఖీ కార్యక్రమం లో రికార్డులను ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్ ఎస్ సి టీమ్ హెడ్ అయినటువంటి రెవిన్యూ ఆఫీసర్ సిహెచ్ రామనారాయణ, హెడ్ కానిస్టేబుల్ అప్పారావు తదితరులు విధులు నిర్వహించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు , సింహాచలం సిబ్బంది పాల్గొన్నారు.

## షర్మిలమ్మ సభను జయప్రదం చేయండి-జిల్లాకాంగ్రెసు ఉపాధ్యక్షుడు శంకర్

నక్కపల్లి(మేజర్ న్యూస్):ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు పార్టీ పిసిసి అధ్యక్షురాలు,దివంగత రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైయస్ షర్మిలమ్మ సార్వత్రిక ఎన్నికలలో భాగంగా నేడు పాయకరావుపేట నియోజకవర్గానికి వస్తున్నారని కాంగ్రెసుపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మేడేటి శంకర్ తెలిపారు. శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ నేడు ఉదయం 9గంటలకు వైయస్ షర్మిలమ్మ పాయకరావుపేట సూర్యమహల్ సెంటర్ కు వస్తున్నారని,ఈ సభకు కాంగ్రెసు పార్టీ, సిపిఎం, సీపీఐ పార్టీల నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని షర్మిలమ్మ సభను విజయవంతం చేయాలని శంకర్ కోరారు. నియోజకవర్గంలో కాంగ్రెసు పార్టీకి పూర్వ వైభవం రానున్నదని ఆయన తెలిపారు

## పరిశీలన అనంతరం 12 మంది అభ్యర్థులు

పాడేరు,రంపచోడవరం, ఏప్రిల్ 26:-మేజర్ న్యూస్: 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 17 మంది అభ్యర్థులు దాఖలు చేసిన 26 నామినేషన్ నామినేషన్ పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించడం జరిగిందని 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యస్. ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ వారి కార్యాలయ సమావేశపు హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో 17 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను పరిశీలన చేయడం జరిగిందని, నిభంధనల ప్రకారం ఉన్న 12 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించడం జరిగిందని, మిగిలిన ఐదుగురి నామినేషన్లను తిరష్కరించడం జరిగిందని వివరించారు. ఆమోదించబడిన నామినేషన్లు : 1. కాకూరు కన్నం రెడ్డి బహుజన సమాజ్ పార్టీ,2. నాగులపల్లి ధనలక్ష్మి యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ,3. మిరియాల శిరీష దేవి తెలుగుదేశం పార్టీ, 4. లోత రామారావు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా, (మార్క్సిస్ట్ ) 5 దుమంతు విశ్వనాథం రిపబ్లికాన్ పార్టీ ఆఫ్ ఇండియా,6 మద్దేటి అంజిరెడ్డి భారత ఆదివాసి పార్టీ,7 మానుపూడి సుబ్బారావు పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా,8 కుంజ శీను స్వతంత్ర అభ్యర్థి,9 పల్లాల లచ్చిరెడ్డి స్వతంత్ర అభ్యర్థి, 10 పాలడుగు లక్ష్మీప్రసన్న స్వతంత్ర అభ్యర్థి, 11 పాలడుగు శ్రీ వెంకటేశ్వరరావు స్వతంత్ర అభ్యర్థి,12 బంగారు వెంకటేష్ స్వతంత్ర అభ్యర్థి. తిరష్కరించబడిన నామినేషన్లు: : ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కుంజం వీర వెంకట సత్య నారాయణమ్మ, తుర్రం అశోక్ కుమార్ నామినేషన్ పత్రాలు



పూర్తిస్థాయిలో సకాలంలో సమర్పించనందున తిరస్కరించడం జరిగిందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. అదేవిధంగా పూనేం సత్యనారాయణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్ ) పార్టీ దమ్మీ అభ్యర్థి, మిరియాల లోవలక్ష్మి తెలుగుదేశం దమ్మీ అభ్యర్థి, బొడ్డపాటి రాఘవ యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ దమ్మీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించబడినవని, పార్టీ గుర్తులతో బి ఫారం లు సమర్పించిన అభ్యర్థుల నామినేషన్ పత్రాలు ఆమోదించడం వలన ముగ్గురు డమ్మీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎ. జ్యోతి కృష్ణ, తాసిల్దార్లు నాగరాజు, ఏవి రమణ, సత్య సులోచన, సత్యనారాయణ, చలపతిరావు, నాగమణి, డిప్యూటీ తహల్దారులు యన్ వి వి సత్యనారాయణ,బి. రాజు,శివ చైతన్య, విశ్వనాధ్, శ్రీధర్, బాలాజీ, సత్యనారాయణ, మూర్తి, రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్లు లక్ష్మణ్, పాల్ బాబు వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## దక్షిణంలో కూటమి ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

కనిపించడంతో ఆయనతో ఫోటోలు, సెల్ఫీలు దిగేందుకు మహిళలు, యువత పోటీపడ్డారు. దక్షిణ నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్, టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్‌ల ప్రచారం దక్షిణంలో జోరందుకుంది. అనంతరం దిబ్బల పాలెం ,ప్రకాష్ రావు పేట వరకు ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా వంశీ స్థానిక ప్రజలను స్వయంగా కలిసి గాజు గ్లాసు గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్థిని అయిన తనకు, సైకిల్ గుర్తుపై శ్రీ భరత్‌కి ఓటు వేసి పాలనలో మార్పు తీసుకురావాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో అశేష జనం వాడవాడల నుంచి బయటకు రావడంతో పండగ వాతావరణంలా ప్రచారం కొనసాగింది. కూటమి ప్రభుత్వ రావడం తథ్యమని, పాలనలో ఎన్నడూ లేని విధంగా మార్పులు తీసుకొస్తారని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీ భరత్ ప్రచారంలో పాల్గొని ప్రజలకు అభివాదం చేస్తూ, గాజు గ్లాసు, సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు .కార్యక్రమంలో టిడిపి, జనసేన ,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అచ్చియ్యపేటలో దాహం కేకలు

(మొదటి పేజీ తరువాయి)

మంజూరు చేసిన జల జీవన్ మిషన్ లో భాగంగా ఇంటింటి కుళాయిలు కూడా మాకు రాలేదని, ఉన్నతాధికారులు స్పందించి వేసవిలో మా దాహాన్ని తీర్చాలని స్థానికులు వేడుకుంటున్నారు.ఎస్ ఎస్ సి టీం ఎన్నికల తనిఖీలు పనితీరు బాగుందిగాజువాక, మేజర్ న్యూఎన్నికలలో భాగంగా ఎస్ఎస్ సి టీం వై జంక్షన్ కూడలి లో తనకి పాయింట్ ఏర్పాటు చేశారు . స్టేట్ ఎన్నికల అబ్జర్వేషన్ ఐ ఆర్ ఎస్ అధికారిని తనిఖీ . ఈ తనిఖీలో విధులను నిర్వర్తిస్తున్న టీం లీడర్ , రెవెన్యూ ఆఫీసర్ సిహెచ్ రామనారాయణ ఆధ్వర్యంలో వై జంక్షన్ కూడలి లో వాహనాలను తనిఖీ కార్యక్రమం లో రికార్డులను ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్ ఎస్ సి టీమ్ హెడ్ అయినటువంటి రెవిన్యూ ఆఫీసర్ సిహెచ్ రామనారాయణ, హెడ్ కానిస్టేబుల్ అప్పారావు తదితరులు విధులు నిర్వహించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు , సింహాచలం సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం జగన్‌కి ప్రభుత్వ ఉద్యోగస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు

(మొదటి పేజీ తరువాయి)

చాలా సంతోషంగా ఉన్నారని, ఇక బకాయి ఉన్న డిఏ అరియర్స్ కూడా వచ్చే నెల ఆఖరు నాటికి చెల్లించేస్తారని, పీఆర్సీ అరియార్స్ తప్పా మరేలాంటి బకాయిలు లేకపోవడంతో ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రభుత్వానికి సానుకూలంగా ఉన్నారని, ఉద్యోగస్తులకు మేలు చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారని అన్నారు.

## భీమిలిలో 'ముత్తంశెట్టి' ప్రచార జోరు!

(మొదటి పేజీ తరువాయి)

అయ్యారు. మంత్రిగా నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లోనూ అభివృద్దిని పరుగులు పెట్టించారు. జిల్లా యంత్రాంగం సాయంతో గ్రామాల అభివృద్ధికి ఇతోధికంగా సహకరించారు. ఇప్పుడు ఆ నమ్మకమే ఈ ఎన్నికల్లో విజేతగా నిలుపుతాదని భావిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే గ్రామ ప్రజలు కూడా ముత్తంశెట్టికి బ్రహ్మరథం పడుతున్నారు.

## పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో 26 నామినేషన్లు ఆమోదం

### 7 నామినేషన్లు తిరస్కరణ

### పరిశీలకులు, అభ్యర్థుల సమక్షంలో పరిశీలన



పాడేరు :ఏప్రిల్ 26: మేజర్ న్యూస్:సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పాడేరు అసెంబ్లీ నియోజకవర్గానికి 23 మంది అభ్యర్థులు 33 నామినేషన్లను దాఖలు చేసారు. పాడేరు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, జే.సి భావన వశిష్ట్ సాధారణ పరిశీలకులు కె. వివేకానందన్, నామినేషన్లు వేసిన అభ్యర్థులు, వారి ప్రతినిధులు సమక్షంలో శుక్రవారం నామపత్రాల పరిశీలన చేసారు. 33 నామినేషన్లలో 26 నామినేషన్లను ఆమోదించి, 7 నామినేషన్లను తిరస్కరించామని రిటర్నింగ్ అధికారి, జే.సి భావన వశిష్ట్ తెలిపారు.. నామినేషన్లు పరిశీలన అనంతరము 18 మంది అభ్యర్థులకు చెందిన 26 నామినేషన్లు మిగిలి ఉన్నాయని తెలిపారు. ఈనెల 29వ తేదీ వరకు కార్యాలయపు పనివేళలల్లో ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 3.00 గంటల వరకు ఉప సంహరణకు గడువు ఉన్నందున నామినేషన్లను ఉపసంహరించు కోదలచినవారు ఉపసంహరించు కోవచ్చునని తెలిపారు.

## 'భీమిలి డైట్ లో డిప్లమో ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ లో ప్రవేశాల కొరకు ఎంట్రన్స్ పరీక్షకు నోటిఫికేషన్



భీమునిపట్నం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ : జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నంలో డిప్లమో ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ లో ప్రవేశాల కొరకు ఎంట్రన్స్ పరీక్ష కొరకై నోటిఫికేషన్ సోమవారం విద్యాశాఖ కమిషనర్ ఎస్. సురేష్ కుమార్ విడుదల చేశారని డైట్ ప్రిన్సిపాల్ ఎం. జ్యోతి కుమారి ఓ ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 23 నుంచి మే 8 వరకు ఆన్లైన్లో దరఖాస్తు రుసుము చెల్లించి ఆన్లైన్లోనే ప్రవేశ పరీక్ష దరఖాస్తు దాఖలు చేయాలని, అందుకు మే 9 వరకు గడువు ఉందని తెలిపారు. మే 21 నుండి హాల్ టికెట్లు ఆన్లైన్ లో పొందవచ్చుని, ప్రవేశ పరీక్ష మే 24న జరుగుతుందని ఆమె తెలిపారు. ఫలితాలు మే 30న విడుదల చేసి, జూన్ 6 నుంచి 8 వరకు వెబ్ ఆప్షన్లు ఎంచుకుంటే జూన్ 12 నుండి కేటాయించిన డైట్ కళాశాలలో ప్రవేశాలు జరుగుతాయని ఈ సందర్భంగా ఆమె వివరించారు. పూర్తి వివరాలకు www.apdeecet.apcfss.in వెబ్సైట్లో చూడొచ్చు అన్నారు.

## భీమిలి మండలంలో కాంగ్రెస్ ప్రచారం



భీమునిపట్నం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ : ఏ. వి. వర్మరాజు ( భీమిలి కాంగ్రెస్ ఎం ఎల్ ఏ అభ్యర్థి ) శుక్రవారం ప్రచారం లో భాగం గా , భీమిలి మండలం లో అన్నవరం , పెద నాగయ్య పాలెం , చిన నాగయ్య పాలెం , చిప్పడ , అశపాలెం , ప్రాంతాలలో గడప గడప కూ తిరుగుతూ , కాంగ్రెస్ పార్టీ కోసం , వారి పథకాలతో తో పాటు కాంగ్రెస్ గారెంటీలు కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాయకులు గాదం మహేష్, కదిరి జగన్నాథం, పల్లా వెంకటరావు, పడాల రమణ తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ చలివేంద్ర ప్రారంభం



భీమునిపట్నం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ : కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సేవా కార్యక్రమాల్లో భాగంగా , ప్రతి సంవత్సరం లాగానే, ఈ సంవత్సరం కూడా శుక్రవారం ఎండాకాలం దృష్ట్యా ,ఉదయం 10 .00 గ. కు . "మజ్జిగ చలివేంద్రం" ఫౌండేషన్ కార్యాలయం వద్ద నున్న చిన్న బజార్ బస్ స్టాప్ నందు, భీమిలి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గారైన జి.హరీష్ చేతుల మీదుగా ప్రారంభించబడినదని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు యావన్మంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## మరోసారి మోసపోవడానికి ప్రజలు సిద్ధంగా లేరు

భీమునిపట్నం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ : ప్రజలను ఎల్లకాలం మోసం చేయడం సాధ్యపడదని తెలుసుకోవాలని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు హితవు పలికారు. ప్రజలుచైతన్యవంతులను పదే పదే మోసం చేసేవాళ్లకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. 4వ వార్డు చేపలుప్పాడ, మంగమారి పేట తదితర ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించిన ఆయన స్థానికంగా ఏర్పాటు. చేసిన సభల్లో పాల్గొని ప్రసంగించారు. ఎన్నికలకు ముందు జరిగిన గులకరాయి హత్యాయత్నం సంఘటన చూస్తే మీకేమైనా గుర్తుకు వస్తుందా అని గంటా ప్రశ్నించగా కోడి కత్తి అంటూ అరిచారు. ఎన్నికలకు ముందు ఇలాంటి డ్రామాలకు, ఆ డ్రామాలకు తెర తీసే నాయకులకు కూడా కాలం చెల్లిందని చెప్పారు. ఆస్తులను అమ్మేసి, తాకట్టు పెట్టి తెచ్చిన సొమ్మును బటన్ నొక్కి పంచుతూ అదేదో ఘనకార్యంలా జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారని, ఆయన చేస్తున్న అప్పులకు అంతం ఎక్కడుందని ప్రశ్నించారు. సంపద సృష్టించి సంక్షేమ పథకాలను అమలు చేస్తే మరింత మిన్నగా వాటిని అందించవచ్చని తెలిపారు.

**సంపద సృష్టించి సంక్షేమాన్ని పెంచుతాం**

కూటమి అధికారంలోకి వస్తే సంక్షేమం ఆగిపోతుందని జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇప్పుడు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలకు అదనంగా ఇంకా అనేక పథకాలను ప్రవేశపెడతామని వివరించారు. జగన్మోహన్ రెడ్డిలా కోతలు లేకుండా పథకాలను అందించడం తమ వల్లే అవుతుందన్నారు. మద్యనిషేధం చేశాకే ఓటు అడుగుతానని నమ్మ బలికి 3-4 రేట్లు ధరలు పెంచి ఆ అలవాటున్న పేద ప్రజలపై భారీ భారాన్ని మోపారని తెలిపారు.

## గ్రామాలలో బండారు విస్తృత ప్రచారం



దేవరాపల్లి, ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ : రాష్ట్రాన్ని పూర్తిగాఅప్పులు ఊబిలో దింపేసి ప్రజలు నెత్తిన భారాన్నిమోపిన జగనన్నను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగాఉన్నారని మాడుగుల నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. గురువారం రాత్రి మండలంలోని వెంకటరాజుపురం,వాకపల్లి గ్రామాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాలలో ప్రజలను ఉద్దేశించి బండారు మాట్లాడారు. జగనన్న ప్రభుత్వంలో ఎంత నష్టపోయామన్నది ప్రజలకు వివరించారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ అమూల్యమైన ఓటు ముద్రను సైకిల్ గుర్తుపై వేసి మాడుగుల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి అఖండ విజయాన్ని చేకూర్చాలని ప్రార్థించారు. రాష్ట్రంలో కూటమి అభ్యర్థుల గెలుపుతధ్యమన్నారు. అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సీఎంరమేష్ కు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి సీఎం రమేష్ కు అఖండ విజయాన్ని చేకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గపార్టీ ఇంచార్జ్ పి.వి.జి. కుమార్, మండల పార్టీఅధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, మండలపార్టీ కార్యదర్శి శరఖాన సూర్యనారాయణ, పోతలపాత్రునాయుడు, క్లస్టర్ ఇంచార్జి దొగ్గ దేముడు నాయుడు, చల్లా నానాజీ, కోట్యాడ సామల నాయుడు, పెంటకోట అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ లెక్కల దాలిబాబు, వనుం వెంకటేష్, లెక్కల సూర్యనారాయణ, లెక్కల వెంకటరావు, చప్ప గంగాధర్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు గొర్రిపోటు రామ్మూర్తి నాయుడు తదితరపార్టీ శ్రేణులు, మహిళలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కూటమి నే గెలిపించాలి

### ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి. సుబ్బరాయన్



(విశాఖపట్నం, దక్షిణ): రాష్ట్రంలో నెలకొని ఉన్న పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి జగన్మోహన్ రెడ్డిని ఓడించి టీడీపీ జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి సుబ్బరాయన్ అన్నారు. దాబా గార్డెన్స్, ప్రెస్ క్లబ్లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జగన్ అధికారంలోకి వచ్చాక 1న రావలసిన పెన్షన్ 18, 20వ తేదీకి గాని రావడం లేదనితెలిపారు. నాలుగున్నర ఏళ్లుగా పిఆర్సి రాకుండా చేశారని, ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎప్పుడు ఇలాగ జరగలేదన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబునాయుడు పెన్షనర్లకు 10 శాతం పెంచి వాల్లర్ల పెన్షన్ ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోయినా కూడా చంద్రబాబునాయుడు 40 శాతం పిట్మెంట్ ఇవ్వడం జరిగిందన్నారు. జగన్ మోహన్ రెడ్డిని వైఎస్సార్ కుమారుడుగా భావించామని, అయితే నాలుగున్నర ఏళ్లుగా తమకు రావలసిన బకాయిలను ఇవ్వడంలేదని మండిపడ్డారు. మెడికల్ బిల్లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడం లేదని, హెల్త్ కార్డులను అనుమతించడం లేదని తెలిపారు. పవిత్ర ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద డ్యూటీ వేసి అప్రతిష్ఠం చేశారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా రౌడీయిజం పెరిగిపోయి, గంజాయికి అడ్డాగా మారిపోయిందని, పర్యావరణాన్ని కాపాడడం లేదని, రుషికొండను బోడి గుండు చేశారన్నారు. 72శాతం పోలవరం ప్రాజెక్టుని చంద్రబాబు పూర్తి చేశారని, తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అలాగే 70 శాతం పూర్తి చేసిన అమరావతి రాజధాని భవనాలను శిధిలావస్థకు చేర్చారన్నారు. యువత భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారైందన్నారు. 32 వేల టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రం బాగుపడాలన్న, యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు, గంజాయి నుండి రాష్ట్రాన్ని విముక్తి చేయాలన్న సమర్థుడైన చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని స్పష్టం చేశారు. ఉన్నత చదువులు చదివిన వాలంటీర్లకు ఐదువేల రూపాయల జీతాలు ఇచ్చి వెట్టిచాకిరి చేయిస్తున్నారని విమర్శించారు. వాలంటీర్లకు రూ.5వేల వేతనాన్ని 10,000 వేతనంగా పెంచుతామని చంద్రబాబు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్ర, విశాఖ ప్రజలు టిడిపి కూటమని గెలిపించాలని కోరారు. సమావేశంలో పెన్షనర్స్ పార్టీ జనరల్ సెక్రెటరీ పెద్దన్న గౌడ్, సెక్రటరీ పీఎస్ఎన్ మూర్తి, కోశాధికారి టి నాగభూషణం, జాయింట్ సెక్రెటరీ కె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

## విశాఖకు అంతర్జాతీయ ఖ్యాతి

### - భారత చైతన్య యువజన పార్టీ విశాఖ ఎం పి అభ్యర్థి బాలాజీ యాదవ్



విశాఫట్నం,ఏప్రిల్ 26 మేజర్న్యూస్:భారత చైతన్య యువజన పారీవిశాఖ ఎం పీ అభ్యర్థి డాక్టర్ మురపాల బాలాజీ యాదవ్ ఆధ్వర్యంలో భారత చైతన్య యువజన పార్టీ మేనిఫెస్టో విడుదల చేసారు. విశాఖ అభివృద్ధి లో పార్టీ ఎజెండా మీద శుక్రవారం డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో వివరించారు. ప్రస్తుత రాజకీయాలు ఎన్నికల దృష్ట్యా, అందరికీ మేలు కలిగే విధంగా భావి తరాలకు మంచి భవిష్యత ని ఇచ్చే నాయకత్వం కోసం తమ ప్రణాళికను ఆయన తెలిపారు. బోడే రామచంద్ర యాదవ్ ఈ జాతీయ పార్టీ స్థాపించారు అని గుర్తు చేశారు. తాను సాధారణ వైద్యునిగా 12 ఏళ్లుగా విశాఖ, ఎస్ కోట లో పని చేసాను. ఏ రాజకీయ పార్టీ స్థానికులకు టికెట్ ఇవ్వడం లేదు. విశాఖ ఎం పీ అభ్యర్థి ఖరు100 నుండి 200 కోట్లు బడ్జెట్ దాతిపోతోందిస్థానికేతరులకు టికెట్ ఇస్తున్నారు. గెలిచాక వ్యాపారాలు చేసుకుని వెళ్తున్నారు. జీరో బడ్జెట్ పాలిటిక్స్ నినాదంతో విశాఖ అభివృద్ధికి దూరంగా వుండి పోయింది. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారు. డబ్బు చుట్టూ రాజకీయం తిరుగుతుంది. ఎన్నో ఏళ్లుగా పారిశ్రామిక వేత్తలే పోటీ చేస్తున్నారు. తమ పార్టీ విజయ వాడలో జాబ్ మేళా ద్వారా ఐదు వేల మందికి ఉపాధి కల్పించారు. విశాఖ లో కేజీహెచ్ , విమ్స్ అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాల్సి ఉంది.వి ఎం ఆర్ డి ఎ పరిధిలో వున్న విశాఖ అభివృద్ధికి ఎంతో అవకాశం వింది. యువత స్వచ్ఛ రాజకీయాలు కోసం ముందుకు రావాలి అని కోరారు. చెరకు రైతు పార్టీ గుర్తు అని తెలిపారు. తమ పార్టీకి బడుగు బలహీనర్గాలు మద్దతు ఇవ్వాలి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకం అన్నారు. విశాఖ లో రైల్వే జోన్ ఐటీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం అని స్పష్టం చేశారు.విశాఖ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎడ్ల వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ, అగ్ర వర్ణాల వారు మాత్రమే పాలిస్తున్నారు అని విచారం వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో పార్టీ నాయకులు సాయి కృష్ణ (ఎన్ ఎస్ కే), బీ.సాయి కిరణ్, మైదానం రమణమ్మ, ఎస్ కోట నియోజక వర్గం నేతఅపర్ణా దేవి, నమ్మి కార్తీక్,౼=పాల్గొన్నారు.

## భీమిలిలో అభివృద్ధి సంక్షేమం నాకు రెండు కళ్ళు

భీమునిపట్నం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ : 33వ రోజు ఎన్నికల ప్రచారం కి భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ యంయల్ఏ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు 3వ వార్డు కి విచ్చేసిన సందర్భంగా 3వ వార్డు నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో 3వార్డు లో 33వ రోజు ఎలక్షన్ ప్రచారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ప్రచారం కి విచ్చేసిన అవంతికి నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘనమైన సాదర స్వాగతం పలకడం జరిగింది. గత 5ఏళ్ళు పాలనలో అవంతి మాకు మాటిచ్చినవి అన్నీ నెరవేర్చారు అంటూ ముక్తకంఠంతో పలికి అవంతి పాలనకు జై కొట్టిన గొల్లవీది కృష్ణాకోలనీ ప్రజలు.మన గుర్తు ఏంటమ్మా అనగా అవంతి మహిళా అక్కాచెల్లెళ్ళు ను ప్రజలను అడగగా ఇంకేంటి బాబు మాకోసం మంచిపాలన అందించే ఫ్యాన్ అని చెబుతూ మళ్ళీ గెలిచేది మీరే అంటూ నినాదాలతో హోరెత్తించారు.మే 13వ తేదీన నా గెలుపుకు ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నావైపు నిలబడండి రాబోయే అయిదేళ్ళు మీకోసం పని చేస్తానని అంటున్న అవంతి.అనంతరం 3వ వార్డు నాయకులు గడప గడపకు వెళ్ళి ప్రజలకు వైసిపి ప్రభుత్వం వస్తే పాలన మునుపటి కంటే మరింత సుపరిపాలన అందించడం జరుగుతుంది అని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అవంతి ని అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికి బహుమతి గా ఇచ్చి శాసనసభ కు పంపించడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని ముక్తకంఠంతో పలికారు.అనంతరం అవంతి ప్రజలు తో మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి గారిది నాది నమ్మిన ప్రజలకు మంచి చేయాలన్నదే మా లక్ష్యం అని,మేము పైన దేవుడ్ని ప్రజలను నమ్ముకున్నామని,నాయకులు కార్యకర్తలు అండదండలే మా విజయానికి శుభపరిణామం అనే నమ్మకం మాది అని,నేను ఎమ్మెల్యేగా గెలుపొందిన దగ్గర నుండి నేటి వరకు నియోజకవర్గం లో ఉన్న 127 సచివాలయాల్లో ప్రతీ వాడ వాడ లో ప్రతీ గడప గడపకు వెళ్ళి ప్రజలు సాదర బాదలు నేరుగా తెలుసుకొని చేయగలిగిన పనులు అన్ని సుసంపూర్ణంగా చేయడం జరిగింది అని,రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి తోడ్పాటు తో ఇదే భీమిలి నియోజకవర్గంలో 2700 కోట్లతో అభివృద్ధి మరియు సంక్షేమం క్రింద ఖర్చు చేశామని ప్రజలకు ఎంతో మేలు చేశామని ప్రజల దగ్గర ఓటు అడిగే హక్కు తమకు మాత్రమే ఉందని, నిత్యం ప్రజల మధ్య ఉంటూ ఎటువంటి అవినీతి లే కన్నా ప్రజల చెంతకే సంక్షేమాన్ని అందిస్తున్నామని, గత 30 సంవత్సరాలుగా లేని అభివృద్ధిని ఈ ఐదు సంవత్సరాలు కాలంలో నేను చేసి చూపానని,ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఎన్ని ఆరోపణలు చేసినా రాబోయే ఎన్నికల్లో గెలిచేది వైసిపి ప్రభుత్వం అని మీరంతా గెలిపే లక్ష్యం గా పని చేయాలని, మహిళా అక్కాచెల్లెళ్ళు కు జగనన్న అన్నింటా పెద్ద పీట వేసారని,ఈరోజు మీకు పదవుల్లో చేయూత పథకం తో మీకు మీరుగా చిరు వ్యాపారవేత్తలు గా ఎదిగేలా చేసిన ఘనత జగనన్నదే అని,మీరే ఆయన గెలుపు క్యాంపనైర్లు గా ఎన్నికల్లో పని చేసి భీమిలి లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్ను, యంపి అభ్యర్థి గా బొత్సా ఝాన్సీని గెలిపించాలని నేను గెలిస్తే జగనన్న ముఖ్యమంత్రి అవుతారని,ముందు కంటే మరింతగా భీమిలి ని అభివృద్ధి పథంలో ముందుకు నడపడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో భీమిలి 3వ వార్డు వైసిపి శ్రేణులు, ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు, సచివాలయం కన్వినర్, లు గృహ సారథులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు

## గంటా చేసిన అభివృద్దే గెలుపుకు శ్రీకారం

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ : అభివృద్ధికి చిరునామా, సంక్షేమానికి ఆదర్శం, మంచి మనసున్న మారాజు భీమిలి నియోజకవర్గం కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావుకి ఈ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ వచ్చేవిధంగా ప్రజలు అడుగులు వేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు.భీమిలి జోన్ 3వ వార్డు తోటవీధిలో తెలుగుదేశం, జనసేన, బారతీయ జనతా పార్టీల భీమిలి నియోజకవర్గం, విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థులు గంటా శ్రీనివాసరావు, మతుకుమిల్లి శ్రీభరత్ గెలుపే ధ్యేయంగా ఇంటింటికి ప్రచారం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు సూపర్ సిక్స్, గతంలో గంటా హయాంలో జరిగిన అభివృద్ధిపై కరపత్రాలు ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో అఖండ మెజారిటీతో గెలిచిన గంటా ఈ సారి రెండింతలు ఎక్కువ మెజారిటీ ఇచ్చేవిధంగా భీమిలి నియోజకవర్గం ప్రజలు అడుగులు వేస్తున్నారని అన్నారు. గంటా హయాంలో చేసిన అభివృద్ధి ఏ గ్రామానికి వెళ్లినా కనిపిస్తుందని అన్నారు. ఆ నమ్మకమే అత్యధిక మెజారిటీతో గెలవడానికి అవకాశాలు ఉన్నాయని అన్నారు. మత్స్యకారులకు, ఇతర కులవృత్తులు చేసుకొనే వారికి ఆర్థికంగా సహాయ సహకారాలు గంటా హయాంలోనే జరిగాయని అన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు ఇచ్చి యువతకు ఉపాధి అవకాశాలకు నాంది పలికారని అన్నారు. మహిళలకు ఆర్థిక రక్షణ టిడిపి హయాంలో జరిగిందని అన్నారు. ఏ నియోజకవర్గంలో లేని సామాజిక భవనాలు, సామాజిక మరుగుదొడ్లు, సిసి రోడ్లు, కాలువలు, స్కూల్ భవనాలు ఇవన్నీ గంటా విద్యాశాఖ మంత్రిగా ఉండేటప్పుడు జరిగాయని చెప్పారు. అందుకే గంటా శ్రీనివాసరావు ఏ మండలానికి వెళ్లినా, ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. దటీజ్ గంటా చరిస్మా అని గంటా నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, బిజెపి, జనసేన నాయకులు సంకురుభుక్త సునీత, అక్కరమాని దివాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు చురకల రమణ, గొలగాని నరేంద్రకుమార్, అర్థపాకల గురునాథ్, బొడ్డు రమేష్, నొల్లి రమణ, పిళ్ళా తాతారావు, కర్రి శివ, శంకర్, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, కాసరపు ఎల్లాజీ, కొక్కిరి అప్పన్న, అప్పికొండ నూకరాజు, కంచెర్ల కామేష్, అల్లిపిల్లి సతీష్, జలగడుగుల మురళి, కుప్పిల గురుమూర్తి, వియ్యపు పోతురాజు తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ప్రారంభించిన చింతకాయల విజయ్



నర్సీపట్నం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ : నేటి నుండి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభించి, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం నియోజకవర్గ%శీ% లో చేసిన అభివృద్ధి ఇంటింటికి తెలిసేలా కార్యక్రమం రూపొందించామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. శుక్రవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఎప్పుడు మొదలుపెట్టినా, పార్టీ అధికారంలోకి రావడం జరిగిందని, అందుకే మరలా ఎన్నికల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు.నర్సీపట్నం పట్టణాన్నే కాకుండా, నియోజకవర్గాన్ని అయ్యన్నపాత్రుడు ఏ రీతిగా అభివృద్ధి చేసిందీ ఇంటింటికి వెళ్లి వివరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు.టెక్నాలజీ పెరిగిన నేపథ్యంలో ఒక మిస్డ్ కాల్ ఇచ్చి అయ్యన్నపాత్రుడు మద్దతు తెలిపే కార్యక్రమం కూడా చేపడుతున్నామన్నారు.ఆది నుండి మాకు వెన్నంటి ఉన్న నర్సీపట్నం నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటామని,బ్రతికినంత కాలం తెలుగుదేశం పార్టీలోనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. అయ్యన్నపాత్రుడును 30 వేలకు పైగా భారీ మెజారిటీతో గెలిపించి అరాచక పాలనకు స్వస్తి చెబుతున్నట్లుగా ప్రజలు సంకేతాలు అందించాలని ఆయన ప్రజలను కోరారు.రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ భారీ మెజారిటీతో గెలిచి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు రావాడ నాయుడు, పైల గోవిందరావు,రుత్తల కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించాలి



విశాఖపట్నం, ఏప్రిల్ 26 మేజర్న్యూస్:ఈనెల 30 వ తేదీన జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినం సందర్భంగా బాల వికాస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ముద్రించిన.పోస్టర్ ను శుక్రవారం.ఎం వి పి కాలనీ లో గల ఎస్ వి వి పి వి ఎం సి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీశ్వర రావు ఛాంబర్ లో సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నర వ ప్రకాశ రావు.జగదీశ్వర రావు తో కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు..స్వచ్ఛంద సంస్థలు సమన్వయం తో పనిచేసి నప్పుడే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్య మవుతుంది అని అన్నారు నగరం లో బాల కార్మికులు పెరుగుతూనే అన్నారు ముఖ్యంగా కో విడ్ తరువాత వీరి స ఖ్య. బాగా పెరిగింది.అని ఆవేదన వ్యక్తం చేశారు నర వ ప్రకాశ రావు మాట్లాడుతూ ఏప్రిల్ 30.జాతీయ బాల కార్మిక దినం సందర్భాన్ని పురస్కరించుకుని ప్రజల లో అవగాహన కల్పించేందుకు నగరం లో పలు ప్రాంతాల లో పోస్టర్ లను అతికించి కరపత్రాలు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో సంస్థ ఉపాధ్యక్షులు డాక్టర్ జ్ఞానేశ్వర్ బాబ్జీ..డాక్టర్ అప్పారావు. తదితరులు పాల్గొన్నారు.

## మామిడిలోవలో ఆరోగ్య సురక్ష శిబిరం



ఆనందపురం ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ ఆనందపురంమండలం లో జరుగుతున్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలను ప్రజలంతా ఉపయోగించుకోవాలని మండల అభివృద్ధి అధికారి కె. అప్పలనాయుడు కోరేరు. మండలం లోని మామిడిలోవాగ్రామం లో ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ గంగు నాయుడు ఆధ్వర్యం లో శుక్రవారం జరిగిన ఆరోగ్య సురక్ష శిబిరం ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. డాక్టర్ గంగు నాయుడు మాట్లాడుతూ వైద్య శిబిరాల్లో గుర్తించిన వ్యాధులకు అవసరం పడితే పై ఆసుపత్రులకు రిఫర్ చేసి వైద్యం అందేలా చూస్తున్నాం అని తెలిపేరు. ఈ వైద్య శిబిరం స్పెషలిస్ట్ డాక్టర్లు డాక్టర్ ప్రవీణ్ వర్మ, డాక్టర్ దీలిప్ కృష్ణ, వైద్య సేవలు అందించారు.ఈ శిబిరం లో 223 మంది వివిధ వ్యాధులకు చికిత్స పొందేరుఈ కార్య క్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి పి సాంబమూర్తి, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణ మోహన్ ,పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఎన్ని జిమ్మిక్కులు చేసినా మళ్లీ నాదే విజయం

### ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్



నర్సీపట్నం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ నేత అయ్యన్నపాత్రుడు భయపడి సరికొత్త జిమ్మికులు చేస్తున్నాడని, ఎన్ని జిమ్మిక్కులు చేసినా భారీ మెజారిటీతో తన గెలుపు ఖాయమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. స్థానిక 13వ వార్డులో నాయకులతో కలిసి శుక్రవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంట ఎమ్మెల్యేకు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రచారంలో మమ్మల్ని ప్రజలు చక్కగా ఆదరిస్తున్నారని, గురువారం నుండి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రచారం ప్రారంభించామన్నారు. అయ్యన్నపాత్రుడుకు ఓటమి భయం పట్టుకుందని, నామినేషన్లకు చివరి రోజైన గురువారం తెలుగుదేశం పార్టీకి చెందిన పి గణేష్ అనే వ్యక్తి చేత నామినేషన్ వేయించడమే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రజలకు అయ్యన్నపాత్రుడు జిమ్మిక్కులు తెలుసునని, ఫ్యాన్ గుర్తుకే ఓటెయ్యాలని ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారన్నారు.ఎన్ని జిమ్మిక్కులు చేసినా 30 వేల మెజారిటీతో విజయం సాధించి రెండవసారి నర్సీపట్నంలో వైసీపీ జండా ఎగరేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చింతకాయల సన్యాసి పాత్రుడు, వార్డు కౌన్సిలర్ మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, పట్టణ వైసిపి అధ్యక్షుడు యాకాశివ, జగనన్న సచివాలయాల కోఆర్డినేటర్ తమరాన శ్రీను, కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, బేతిరెడ్డి రత్నం, కర్రి వినీల చైతన్య, కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనివాసరావు, నాయకులు మాకిరెడ్డి అప్పారావు, బేతిరెడ్డి విజయ్, చీటీల రాము, పెట్ల ప్రసాద్, గుడివాడ లచ్చుబాబు, తెన్నేటి జాన్సన్, కిల్లాడ లోవ, యాదగిరి శేషు, పెద్ద ఎత్తున మహిళా నాయకులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్ 2024లో సత్తా చాటిన వేదాంతు

విశాఖపట్నం, మేజర్ న్యూస్ :జేఈఈ పరీక్ష ఫలితాల్లో ట్యూటరింగ్ రంగంలో ఉన్న సంస్థ వేదాంతు తాజాగా వచ్చిన జేఈఈ అడ్వాన్స్ డ్ పరీక్ష ఫలితాల్లో 1,698 మంది తమ విద్యార్థులు అర్హత సాధించారని మీడియా ప్రతినిధి ఓ ప్రకటనలో తెలిపారు.తమ విద్యార్థులలో 210 మంది 99 పర్సంటైల్ కంటే ఎక్కువ స్కోర్ చేశారని, 641 మంది 97 కంటే ఎక్కువ పర్సంటైల్ స్కోర్ చేశారని తెలిపారు.లవేదాంతులో శిక్షణ పొంది జేఈఈ పరీక్షలో టాప్ స్కోరర్ గా నిలిచారు ప్రణవానంద్ సాజి. సాజి జేఈఈ మెయిన్ 2024లో 31వ ర్యాంకుతో ఓవర్సీస్ టాపర్గా గుర్తింపు పొందారన్నారు.అంతేకాకుండా, ముగ్గురు వేదాంతు విద్యార్థులు టాప్ 500లో ఉన్నారని మరోవైపు టాప్ 1000 మందిలో ఆరుగురు వేదాంతు విద్యార్థులు ఆలిండియా టాప్ ర్యాంకర్లుగా ఉన్నారన్నారు.ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సబ్జెక్టులలో 100 పర్సంటైల్ సాధించిన వారిలో 27 మంది వేదాంతు విద్యార్థులు ఉన్నారన్నారు.

## కోవలెన్స్ డిజిటల్ లో ఉద్యోగావకాశాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 26 : విశాఖనగరం లోని కోవలెన్స్ డిజిటల్ సంస్థలో బేక్ ఎండ్ డెవలపర్ ఉద్యోగలకు మే 4న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు సంస్థ సీ ఓ ఓ శ్రీనివాస్ పొన్నగంటి తెలిపారు. కోర్ జావా, జే2ఈఈ, స్ప్రింగ్ బూట్, మల్టీ త్రెడింగ్, డిజైన్ పాట్రెన్, క్లౌడ్, అపచే కెమల్, డాకర్, కుబర్నెట్, కాఫ్కా, డాటా మ్యాపింగ్, వెబ్ సర్వీసు కోర్సు లలో ప్రావీణ్యం కలిగి ఉండాలని, 4-12 సంవత్సరాలు అనుభవం ఉండాలని తెలిపారు. ఆసక్తి గల అనుభవజ్ఞులు మే 4 ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు విశాఖ వి ఐ పి రోడ్డు లోని కోవలెన్స్ డిజిటల్ కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూ కు హాజరు కావాలని సంస్థ సీ ఓ ఓ శ్రీనివాస్ పొన్నగంటి తెలిపారు.

# సూర్య శ్రీకాకుళం

## కలమటకు శుభాకాంక్షలు తెలియజేసిన బగ్గు రమణమూర్తి



నరసన్నపేట, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: నరసన్నపేట నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి శ్రీకాకుళం జిల్లా పార్టీ కార్యాలయంలో నూతనంగా పదవీ బాధ్యతల స్వీకరించిన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణను అభినందిస్తూ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపినరమణమూర్తి, ఇతర నరసన్నపేట నియోజకవర్గ నేతలు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చం నాయుడు, ఎంపీ రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

## రజకులకు అండగా ఉంటా..

**- గొండు శంకర్ భరోసా**
**- కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి హామీ**



శ్రీకాకుళం, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో పుట్టిన తెలుగుదేశం పార్టీ అన్నివర్గాలకు అండగా ఉంటుందని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ పేర్కొన్నారు. నియోజకవర్గంలో రజకుల అభివృద్ధికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి రజక సోదరులతో ఆత్మీయ కలయిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రజక సంఘ నాయకులు, రజక సోదరులు తమ ఇబ్బందులను శంకర్ దృష్టికి తీసుకువచ్చారు. తమకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. కులవృత్తిని కొనసాగించేందుకు సరైన వసతులు కరువయ్యాయని చెప్పారు. ముఖ్యంగా నగరంలో దాదాపు అన్ని సామాజిక వర్గాలకు కమ్యూనిటీ భవనాలు ఉన్నాయని, తమ వర్గానికి ఒక భవనం కేటాయిస్తే శుభకార్యాలు, సమావేశాలకు అనువుగా ఉంటుందని కోరారు. రజకుల సమస్యలు, ఇబ్బందులను గుర్తించిన శంకర్ వారి అభ్యర్థనకు సానుకూలంగా స్పందించారు. రజకులకు పూర్తిస్థాయిలో సంక్షేమ ఫలాలు అందేవిధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. వారి సామాజిక. ఆర్థిక ఎదుగుదలకు ప్రోత్సాహం అందిస్తానని చెప్పారు. నగరంతో పాటు నియోజకవర్గంలో అనువైన ప్రాంతాల్లో దోభీ ఘాట్లను ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా నగరంలో రజక సామాజిక భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని వారి హర్షతిరేకాల నడుమ హామీనిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా రజక సామాజిక సంఘ ప్రెసిడెంట్ సతివాడ ధర్మారావు, పట్టణ రజక సంఘం అధ్యక్షుడు కింతలి రాము, వాడాడా రాము, కింతల కొండలరావు, నవరత్నం, ఎస్ అప్పారావు, సింగు రామారావు ,కొర్ను రామారావు, కొర్ను శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మే 31 కల్లా ఆధార్‌తో పాన్ లింక్ అవ్వాలి



పలాస/మందస, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్: పాన్ అనుసంధానం పూర్తయితే టీడీఎస్ షార్ట్ డిడక్షన్ కోసం పన్ను చెల్లింపుదారులపై ఏ చర్యలూ ఉండబోవని ఆదాయ పన్ను (ఐటి) శాఖ తెలియజేసింది. ఐటీ నిబంధనల ప్రకారం బయోమెట్రిక్ ఆధార్‌తో పర్మనెంట్ అకౌంట్ నెంబర్ (పాన్) లింక్ అవ్వక పోతే సాధారణంగా వర్తించే రేటుకు రెండింతల టీడీఎస్ మినహాయిం పులుం టాయి. కాగా, లావాదేవీ సమయంలో పాన్ ఇన్‌ఆపరేటివ్‌లో ఉన్న ట్యాక్స్ పేయర్లకు టీడీఎస్/టీసీఎస్ షార్ట్ డిడక్షన్/కలెక్షన్ ఎగవేతకు పాల్పడ్డారన్న నోటీసు లు వస్తున్నట్టు సీబీడీటీ తెలిపింది. ఈ మేరకు తమకు పన్ను చెల్లింపుదారుల నుంచి ఫిర్యాదులు అందాయని పేర్కొన్నది. అయితే అలాంటి కేసుల్లో మే 31కల్లా ఆధార్‌తో పాన్ అనుసంధానం కాకపోయినా సాధారణ రేటుకే టీడీఎస్/టీసీఎస్ వసూలుంటుందని సీబీడీటీ స్పష్టం చేసింది. కాగా, 2022 జూన్ 30 వరకు ఆధార్‌తో పాన్ అనుసంధానం ఉచితంగానే జరిగింది. జూలై 1 నుంచి 2023 జూన్ 30 వరకు రూ.1,000 ఆలస్య రుసుముతో అనుమతించారు. అప్పటికీ లింక్ అవ్వని పాన్ జూలై 1 నుంచి ఇన్‌ఆపరేటివ్‌లోకి వెళ్లింది. దీన్ని ఆపరేషన్‌లోకి తేవాలంటే రూ.1,000 ఫైన్ కట్టాల్సిందే. కానీ 30 రోజుల సమయం పడుతుంది. ఆధార్, పాన్ లింక్ కాకపోతే ఐటీ రిఫండ్ ఉండదు. లింక్ చేసుకుంటే రిఫండ్ వస్తుంది. కానీ, ఆలస్యానికి ఐటీ శాఖ నుంచి వడ్డీ రాదు.

## దేశం పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యం

పలాస/మందస, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం ఎన్డీఏ కూటమి సానుభూతిపరులైన కళింగ సామాజిక కుటుంబ సభ్యులు అందరూ కలిసి మందస మండలం పరిధిలో కొత్తపల్లి, ముకుందపురం, బాలాజీపురం మరియు సిద్దూరు, గ్రామాలు పర్యటించి మన ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థులైన శ్రీమతి గౌతు శిరీషమ్మ మరియు శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు లకు మద్దతుగా మే 13 వ తారీఖున దా జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ముమ్మర ప్రచారం చేయడం జరిగినది. ఈ బలంగా తీసుకొని వెళ్లడం జరిగింది. ప్రచారంలో వజ్జ బాబురావు, కొర్ల కన్నారావు దువ్వాడ హేమ్బాబు చౌదరి,బద్ద నాగరాజు, దువ్వాడ శ్రీకాంత్, పైల చక్రధర్, దువ్వాడ శ్రీహర్ష సంతోష్, యవ్వారీ మోహన రావు తో బాటు మందస మండలం నుండి భావన దుర్యోధనగారు, నాయుడు, బమ్మిడి కర్రయ్యా ల తో కొత్తపల్లి గ్రామం నుండి గుంట పున్నయ్య, గోపికృష్ణ మహంతి, మూల ప్రకాశరావు, సుభాష్ చంద్ర పండ, వీళ్లకు ఉపేంద్ర, ఎదుర్ల అప్పన్న, షిఫ్ట్ బుజ్జంగరావు, మూల గణపతి, రట్టి హేమంత్ కుమార్ హేమంత్ కుమార్. ముకుంద పురంనుండి కోమటి కృష్ణా రావు, కోమటి బాబూ రావు, కోమటి తిరుపతి, కోమటి ప్రకాష్, యెజ్జల రామమూర్తి, భాడ వాసు, బంధార నాగేశ్వర రావు తదితరులు. బాలాజీ పురం నుండి చింతాడ లక్ష్మీనా రాయణ యానాది వాసు, తలగాన సంతోష్. సిద్దూరు నుండి బొంగి జగ్గారావు, మార్పు ఈశ్వరరావు, మల్లా శ్రీను, వల్లభ మురార్జీ నాయకులు పాల్గొనరావు.

## దాశరథీపురంలో ఉదయం వైసీపీ, సాయంత్రం టిడిపిలో చేరిక

**- తల్లిదండ్రులు ఒకపార్టీ, పిల్లలు మరోపార్టీ**
**ఎవ్వరిని కాదనక సర్దుబాటు**
**- పలువుర్ని విస్మయం కలిగిస్తున్న గ్రామస్తుల తీరు**



కొత్తూరు, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: అది ఒక చిన్న పల్లెటూరు.అభివృద్ధికి ఆమడదూరం ఉన్న ఈగ్రామం అవకాశ రాజకీయాలకు పెట్టింది పేరుఈ కుగ్రామం. ఈ గ్రామం లో సుమారు వంద ఇండ్లు ఉంటాయి. పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం గురండి పంచాయితీ పరిది లో గల ఈ గ్రామం పేరు దాశరథీపురం. ఎమ్మెల్యే రెడ్డి శాంతి సమక్షంలో గురండి మాజీ సర్పంచ్ పారశెల్లిభయ్యన్న ,మరియు ఆయన తనయుడుఢిల్లేశ్వరరావు , యార్లంకి రమణయ్య మరికొంత మంది గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో గ్రామంలో ఒక చిన్న కార్యక్రమం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే రెడ్డి శాంతి చేత వైసీపీ కండువా వేసుకొని సుమారు వంద కుటుంబాలు వారు వైసీపీ లో చేరిపోయారు. గ్రామం నుంచి ఈ చేరికలు ప్రముఖ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ టివిలలో వార్తలు వచ్చాయి.అదేరోజు సాయంత్రం కూటమి అభ్యర్థి మామిడి గోవింరావు ఎన్నికల ప్రచారంలో భాగంగా దాశరథీపురం లో మామిడి గోవిందరావు సమక్షంలో మండల పార్టీ దేశం ప్రధాన కార్యదర్శి, అరుబోలు దశరదరావు గూనభద్రకు చెందిన తిరుపతిరావు ఆధ్వర్యంలోలో గురువారం సాయంత్రం జెన్నాన వెంకటరావు, నార గోవిందరావు, గేదెల విశ్వనాధం, బంకి నారాయణప్పన్న, నగిరికటకం అప్పన్న తో సహా యాభై కుటుంబాలు వారు వైసీపీ ని వీడి దేశం పార్టీలో చేరారు. గ్రామం లో ఉన్న ఇండ్లు ఎన్ని ఇరు పార్టీలు ఇచ్చిన ప్రకటనలో వాస్తవం ఎంతని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ న్నారు.

## 'రా' ఎన్.టీ.ఆర్ టీం ఆర్ధిక చేయూత

**- దీర్ఘ కాళిక వ్యాధితో బాధపడుతున్న కుటుంబానికి ఆక్సిజన్ కాన్సెంట్రీటర్ అందజేత**
**- దాతలు ముందుకు రావాలి**
**- మాధారపు డేవిడ్**



శ్రీకాకుళం, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: నిరుపేద కుటుంబానికి చెందిన సుభాషిణి కుమార్తే యశోద గత కొన్ని సంవత్సరాలుగా దీర్ఘ కాళిక వ్యాధితో బాధపడుతూ ఇంటర్ మొదటి సంవత్సరంతో చదువును కూడా ఆపేసి వైద్యాశాలలు చుట్టూ తిరుగుతూ కాలం నెట్టుకొచ్చారు. యశోదకు తండ్రి కూడా లేకపోవటంతో ఇదివరకు పత్రికా ప్రతినిధి, సామాజిక సేవకులు ఉర్లం శివతేజ ద్వారా కొన్ని స్వచ్ఛంద సంస్థలు యశోద కుటుంబానికి అండగా నిలిచారు. గతంలో ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన్ రావు, యశోదమ్మా ఫౌండేషన్ ఎం. డేవిడ్, సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి సిల్లా రమేష్, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు మేనేజర్ డా. మణికంఠ, జిల్ ఫౌండేషన్ జాడ సాయి, మదర్స్ లవ్ ఫౌండేషన్ సుప్రజ రౌతు తమ వంతు పాత్ర పోసించి సుభాషిణి కుటుంబాన్ని ఆధుకున్నారు. ఈ రోజు యశోద పరిస్థితి హీనంగా మారి, స్థానిక రిమ్స్ వైద్యాశాలలో చికిత్స తీసుకుంటూ బ్రతుకు పోరాటం చేస్తుంది. తల్లి యశోద జెండాల వీధికి చెందిన యోగి, పత్రికా ప్రతినిధి ఉర్లం.ద్వారా మాధారపు డేవిడ్ ను సంప్రదించగా, స్పందించిన డేవిడ్ రా ఎన్.టీ.ఆర్ టీం తరుపున వారికి అవసరమైన ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ కోసం ముప్పై వేల రూపాయల ఆర్ధిక సాయం శుక్రవారం రిమ్స్ వైద్యాశాలలో ఆధుకున్నారు. ఈ సందర్భంగా మాధారపు డేవిడ్ మాట్లాడుతూ యశోద పరిస్థితి దారుణంగా ఉందని, మనసున్న దాతలు ఈ కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.

## నిస్సహాయకులకు అల్పాహారా వితరణ

**- ఆహారాన్ని వృధా చెయ్యకండి**
**- ఆకలితో అలమటిస్తున్న వారికి చేయూతనన్దిద్దాం**
**- పొట్నూరు నారాయణ రావు**



శ్రీకాకుళం, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: ఆహారాన్ని వృధా చెయ్యకండి, ఆకలితో అలమటిస్తున్న వారికి చేయూతనన్దిద్దామని నగరానికి చెందిన పొట్నూరు నారాయణ రావు తెలిపారు. నగరంలో ముఖ్య కూడాలిలో ఆకలితో అలమటిస్తున్న నిస్సహాయకులకు ఆహారాన్ని అందించటమే ధ్యేయంగా కొన్ని స్వచ్ఛంద సంస్థ సభ్యులు ప్రతీ రోజు ఏదో ఒక రూపంలో ఆహారాన్ని అందించటం చూస్తున్నామని, మన ఇంట్లో గాని, బయట మన స్నేహితుల జన్మదినాన గాని, పెళ్లి రోజు వేడుకలలో భాగంగా అదనపు ఖర్చులకు బదులు, దారినపోయే అబాగ్యులకు ఆహారం అందించటం అలవాటుచేసుకోవాలన్నారు. ఈ రోజు జకన్మదినం జరుపుకుంటున్న నా స్నేహితులు కుమార్తే కొత్తకోట లలిత, ప్రతి నిత్యం ఏదో ఒక రూపంలో సేవందిస్తున్న ఉర్లం శివతేజను సంప్రదిస్తే, ఆయన సలహాతో, వారి ఆధ్వర్యంలో అల్పాహార వితరణ చెయ్యటం ఆనందంగా ఉందన్నారు. శివతేజ మాట్లాడుతూ మండు వేసవిలో ఆహారం కోసం, నిస్సహాయులు ఎదురుచూస్తున్నారని, అలాంటివారికోసం నిత్యం ఆహారం అందిస్తున్నామని, దాతలు సహకరిస్తే మనవంతు సాయం అందించవచ్చని, మిగిలిన ఆహారాన్ని వృధాచేయ్యకుండా మాకు సహకరిస్తే, పది మందికి పంచిపెడతామని, దాతలు 8790944902 చరవానిని సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు పొడుగు చరణ్, రాజు యాదవ్, జిల్ ఫౌండేషన్ జాడ సాయి, మదర్స్ లవ్ ఫౌండేషన్ సుప్రజ రౌతు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టిడిపిలోకి వలసలు



**పార్టీలోకి ఆహ్వానించిన బగ్గు**

నరసన్నపేట, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: నరసన్నపేట నియోజకవర్గంలో వైకాపా పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి వలసలు జోరుకొనసాగుతుంది. శుక్రవారం నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వలస వచ్చిన వారిని కండువాలు కప్పి ఆహ్వానించిన ఉమ్మడి టిడిపి అభ్యర్థి బగ్గు రమణమూర్తి. యాట్లబసివలస మాజీ నీటి సంఘం అధ్యక్షుడు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు సంతిరావు రామన్న, 80 కుటుంబాలు వైకాపా పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఉరజాం మాజీ ఎంపిటిసి సభ్యులు కిల్లి మోహనరావు, వార్డు సభ్యులు సంపతిరావు వాసుదేవరావు రాజు, రోణంకి తిరుపతిరావు, బొడ్డేపల్లి శ్రీనివాసరావు లతో పాటు 50 కుటుంబాలు వైకాపా పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు వీరిని పార్టీలోకి ఆహ్వానించినరమణమూర్తి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భైరి భాస్కరరావు, మాజీ ఎంపిపి తమ్మినేని భూషణ్ రావు, మాజీ జెడ్పీటీసీ రోణంకి కృష్ణన్నాయుడు మాజీ సర్పంచ్ లుకలాపు రాంబాబు, సురపు నారాయణ్ దాసు, మెండ మోహనరావు, మళ్ళ ఎర్రన్నాయుడు, పూడి భగీరధ, కూర్మరావు బిజెపి నాయకులు కిల్లి లక్ష్మణ్, కరుకోల రామారావు, సంపతిరావు తేజేశ్వరరావు, తెలుగుదేశం, బిజెపి,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయండి, వేయించండి

**ముమ్మర ప్రచారంలో ధర్మాన శ్రావణి, గ్రీష్మ**



నరసన్నపేట, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలో ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్న ధర్మాన కోడలు ధర్మాన శ్రావణి, గ్రీష్మ శుక్రవారం మారుతి నగర్ వీధిలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న వీరు ఉల్లాసంగా ఉత్సాహంగా ఓటును అభ్యర్థిస్తూ ఫ్యాన్ గుర్తుపైరెండు ఓట్లు వేయాలని, ఇంకొకరితో వేయించాలని వినూత్నంగా విజ్ఞప్తి చేస్తూ జగనన్న పాలనకు మీ వంతు సహకారం అందించండి, దాసన్న నాయకత్వాన్ని బలపరచండి. అభివృద్ధి సంక్షేమానికి మీ వంతుసహాయముఅందివ్వండి. జగనన్న పాలనలో అందరికీమంచి జరిగింది. మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకుందాం. అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగి ద్దాం అంటూ కరపత్రాల అందిస్తూఇంటింటా ప్రతి ఇంట ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్న ధర్మాన శ్రావణి, ధర్మాన గ్రీష్మ. ధర్మాన కోడళ్ల కు ప్రతి ఇంట అపూర్వ స్వాగతం లభిస్తుంది. మామయ్య గెలుపుకై కోడళ్ళు తమ వంతు ప్రచార పర్వాన్ని కొనసాగిస్తూముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట వైకాపా శ్రేణులు వీరు వెంట పాల్గొంటున్నారు.

## ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుదలచంద్రన్న పాలనలోనే సాధ్యం

**ఉమ్మడి టిడిపి అభ్యర్థి గొండు శంకర్**



శ్రీకాకుళం, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: ప్రజల ఆర్ధిక, జీవన ప్రమాణాలను మెరుగు పరిచే దిశగా చంద్రన్న సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ పేర్కొన్నారు. నగరంలోని 41వ డివిజన్ దమ్మల వీధి పరిసర ప్రాంతాల్లో చిన్నిపిల్లి మణికంఠ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన ప్రజాగళం బాబు సూపర్ సిక్స్ ప్రచార కార్యక్రమంలో గొండు శంకర్ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రజల తలరాతలు మార్చే బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. స్థానికి సమస్యలు తెలుసుకుంటూ, ప్రజల ఇబ్బందులను వింటూ డివిజన్ మొత్తం పర్యటించారు. ప్రజాగళం ప్రచారానికి వచ్చిన ఆయనకు స్థానికులు బ్రహ్మరథం పట్టి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ, మహిళలు, యువత. విద్యార్థులు, రైతులు ఇలా అన్ని వర్గాలు, రంగాల వారికి ప్రయోజనం చేకూర్చేలా చంద్రబాబు హయాంలో ప్రజారంజక పాలన ఉండబోతుందన్నారు. నియోజకవర్గం అభివృద్ధి బాధ్యతను రామ్మోహన్ నాయుడు, తాను తీసుకుంటామని చెప్పారు. నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దుతామని. తాగు, మురుగునీటి వ్యవస్థలను మెరుగుపరచి సమస్యలు లేని సుందర శ్రీకాకుళం ఆవిష్కృతం చేస్తామని హామీనిచ్చారు. ఓటమి భయంతో వైకాపా నేతలు టీడీపీ గెలిస్తే సంక్షేమ పథకాలు తీసేస్తారని చేస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు. అయిదేళ్లలో నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి పని చేయని వారికి ఓటు అడిగే హక్కు లేదన్నారు. రానున్న ఎన్నికల్లో ఎంపీగా రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యేగా తనను రికార్డు మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మైలపల్లి నర్సింహామూర్తి, మైలపల్లి రాజు, సయ్యద్ హమీద్, గొలగాన వినోద్, రవి, మురళి, మూర్తి, నాగేశ్వరరావు, టీడీపీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ డివిజన్ల ఇంచార్జిలు పాల్గొన్నారు.

## ఇంటింట ప్రచారంలో బగ్గు రమణమూర్తి



నరసన్నపేట, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వంతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని అందుకు ఓటర్ మహాశయులందరూ తమ వంతు సహకారం అందించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ, చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఇంట అవసరాలను తీరుస్తూ ఆదుకుంటాయని, ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి నిరంతరము ఆలోచించే చంద్రబాబుఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని, సంపద సృష్టి యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాల కల్పన చంద్రబాబుకే సాధ్యమని ఇంటింటా విజ్ఞప్తి చేస్తూ శుక్రవారం నరసన్నపేట పట్టణం, బండివీధి, తెలగవీధి పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఉమ్మడి కూటమి టీడీపీ అభ్యర్థి బగ్గు రమణమూర్తి, మాజీ జలుమూరు జడ్పీటీసి సభ్యురాలు బగ్గు సుగుణమ్మ పట్టణ నాయకులు కార్యకర్తలు.

## జేఈఈ మెయిన్స్‌లో కాకినాడ శ్రీ ఆదిత్య ప్రతిభ



శ్రీకాకుళం, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: దశవ్యాప్తంగా నిర్వహించిన జఈఈ మెయిన్స్ 2024 నాలుగు ఫలితాలలో శ్రీకాకుళంలోని కాకినాడ శ్రీ ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యున్నత ర్యాంకులతో తమ సత్తా చాటారు. పమిడిపాటి స్వర్ణ శ్రీ 99.35% ఆల్ ఇండియా ర్యాంకు 1467, మాతా ప్రవల్లిక 99.26%తో ఆల్ ఇండియా ర్యాంక్ 1750 తో జిల్లాలోని మొదటి స్థానంలో నిలిచారని శ్రీ ఆదిత్య కళాశాలసెక్రెటరీ ఎం.ఎన్.కె దీపక్ రెడ్డి తెలిపారు. జర్జాన రాజ్ గిరీష్ 2,392, జర్జాన రాజ్ గౌతమ్ 3324,చింతాడ దివ్యశ్రీ 6219, పెద్దిన శరణ్య8505,దివ్యాంక పాండే17,867,కోటిపల్లి అమృత 25144, పట్నాయకుని ప్రవీణ్ కుమార్ 26,853, సారిపల్లి జాబిలి 43029దేశస్థాయి ర్యాంకులు సాధించారని,వీధితోపాటు సుమారుగా 33 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ ఎగ్జామ్కు క్వాలిఫై అయ్యారనికళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి తెలియజేశారు. ఇంతటి ఘన విజయానికి కారకులైన విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అధ్యాపక సిబ్బందికి కళాశాల ప్రిన్సిపల్ ఎం.డీల్లీ శ్వరరావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి గౌతు శిరీషకే మా మద్దతు

**పెద్దబడాం యువత**



పలాస, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: వజ్రపుకొత్తూరు మండలం పెద్దబడం కి చెందిన యువత ఈరోజు పలాస పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి సమన్వయకర్త వెంకన్న చౌదరి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి గౌతు శిరీష గారి గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం అన్ని శిరీష గారి సంకల్పం ప్రతి చేనుకు నీరు ప్రతి చేతికి పని అన్నే నినాదం ప్రతి ఓటర్ దృష్టికి తీసుకువెళ్లి ఆమె గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని యువత ముందుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీత శంకర్, పీత దివాకర్, పీత తిరుపతి, వంకల తిరుపతి, పీత ఢిల్లీ, కొల్లి మోహన్రావు, శ్రీకాంత్, వంకల బాలకృష్ణ, బుల్లోజు శశిభూషణ్, మరాడ దుర్యోధన, వల్లభరావు, గ్రామ యువత పాల్గొన్నారు.

## గౌతు శిరీష నామినేషన్ ఆమోదం



పలాస, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: పలాస నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థిని గౌతు శిరీష నామినేషన్ ఆమోదించబడటంతో. పలాస నియోజకవర్గం సమన్వయకర్త వెంకన్న చౌదరి పలాస లోని పలు దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ వున్నవారికి స్విట్స్ పంపిణీని చేశారు.

## వైసిపి ఎమ్మెల్యే అభ్యర్ధికి ఘన స్వాగతం పలుకుతున్న ప్రజానీకం



పలాస/మందస, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గం పలాస మున్సిపాలిటీ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శుక్రవారం ఎన్నికల ప్రచారం కార్యక్రమం నిర్వహించేరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సీదిరి. అప్పలరాజు ( మంత్రివర్యులు)కి ఓటు అంటూ నినాదాలు చేసిన ప్రజలు ఎన్నికల ప్రచారంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తో నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుంది కావున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే మా ఓటు పలాస నియోజవర్గం ప్రజలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు పలాస – కాశీబుగ్గ మున్సిపాలిటీ లో ఎన్నికల ప్రచారంలో మంత్రి డాక్టర్ సీదిరి. అప్పలరాజుకి ప్రతీ ఇంటి నుండి హారతి తిలకాలతో పూల వర్షాలతో స్వాగత సత్కారాలు అందుకున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఐదు సంవత్సరాల కాలంలో మంత్రి డాక్టర్ సీదిరి చేసిన అభివృద్ధే నేడు ప్రజలు చూపిన అభిమానం రూపంలో లభించిన రిటర్న్ గిఫ్ట్.. అడుగడుగునా బ్రహ్మరథం పలికిన పలాస కాశీబుగ్గ వార్డు ప్రజలు.. వయసు తో సంబంధం లేకుండా సంబరాలు నడుమ ఉల్లాసంగా ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం.. అరాచకపు వాదులు మాకొద్దు ..మంత్రి డాక్టర్ సీదిరే మాకు ముద్దు అంటూ మంత్రి డాక్టర్ సీదిరి కి బ్రహ్మరథం పట్టిన వార్డు ప్రజానికం..

**అడుగడుగునా రాజన్నకి ఘన సత్కారం..**

మంత్రి డాక్టర్ సీదిరితో అడుగులో అడుగు వేసుకుంటూ నడిచిన వార్డు ప్రజలు.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిరస్మరణీయులు వానపల్లి రవికుమార్

## కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖట్నం,ఏప్రిల్ 24 మేజర్‌న్యూస్:**చిరస్మరణీయులు, సంఘ సేవకులు కీర్తిశేషులు వానపల్లి రవికుమార్ కి 3వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ ముందుగా రవికుమార్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని, ఆయన చేసిన సేవలు మరువలేనివని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ కుటుంబ సభ్యులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరుంధతి నగర్ నూకాంబిక అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కె కె రాజు



**విశాఖట్నం,ఏప్రిల్ 24 మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజకవర్గం స్థానిక 47వ వార్డుపరిధి అరుంధతి నగర్ లో శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట,అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు హాజరయ్యారు ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాల స్వీకరించి అనంతరం జరిగిన అన్నదామారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ మెంబెర్ కంటిపాము కామేశ్వరి, జేసీఎస్ కన్వీనర్ వసంతల అప్పారావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధర్మాల ఆనంద్ కుమార్ రెడ్డి,కోరిబిల్లి విజయ్,బంగారి సురేష్,సుకుమార్, గోవింద్, కె గురువోజీ,బోగి,కోరిబిల్లి నరసింగ్ కనకరాజు,గ్రామపెద్దలు కోరిబిల్లి అప్పారావు,గోవింద్, అప్పన్న దొర, ఆలయ కమిటీ సభ్యులు,స్థానికమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



దేవరాపల్లి, ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ : మండలంలోని రైవాడ పంచాయతీ శివారు బేతపూడి కాలనీలో నూతనంగా నిర్మించిన కార్యసిద్ధి ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట శుక్రవారం ఘనంగా జరిగింది. స్వర్గీయ దుక్కవెంకటరావు జ్ఞాపకార్థం నిర్మించిన ఈ ఆలయంలో స్వామి వారి విగ్రహాన్ని ఎల్.కోట మండలం గంగుబూడికి చెందిన దుక్క వెంకటరమణ సమకూర్చారు. ఈ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా హోమం తదితర కార్యక్రమాలు పూర్తి అయిన తరువాత స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చల్లా లక్ష్మి, నాయుడు, మాజీ సర్పంచ్ చల్లా కృష్ణవేణి, టీడీపీ జిల్లా నాయకుడు చల్లా నానాజీ, దుక్క ఈశ్వరరావు తదితరులున్నారు.

# సిఎం రమేష్ కు అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం మద్దతు



అనకాపల్లి, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లా అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం, 24 మండలాల ప్రతినిధుల ఆత్మీయ సమావేశం గవరపాలెం రైతు భారతి కల్యాణ మండపంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి కూటమి పార్లమెంట్ అభ్యర్థి సిఎం రమేష్ పాల్గొనగా ఆయనను సంఘం తరపున ఘనంగా సత్కరించి, సంఘం తరపున వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కుటమి పార్లమెంట్ అభ్యర్థి సిఎం రమేష్ మాట్లాడుతూ ఈ ప్రాంతం పట్ల, ప్రజల సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉందని అన్నారు. గాండ్ల తెలికుల సంక్షేమ సంఘ సమస్యలన్నీ తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలో ఉన్న ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు, తనను కూడా అభిమానంతో ఓటు వేసి గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే అనకాపల్లి పార్లమెంటును అభివృద్ధి చేస్తామని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామని రమేష్ హామీ ఇచ్చారు. జిల్లా కమిటీ తెలియజేసిన కమ్యూనిటీ హాల్ గురించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రత్యేక కమ్యూనిటీ హాల్ పూర్తి చేస్తాం అని హామీ ఇచ్చారు. కాగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన మరోసారి గాండ్ల తెలికుల భారీ బహిరంగ సభను అనకాపల్లిలో అత్యంత వైభవంగా నిర్వహిస్తామని, దానికి ముఖ్య అతిధి గా రావాలి అని సిఎం రమేష్ ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు రాజవూడి కోటేశ్వరరావు, యెల్లేటి కరుణాకర నాయుడు, అధ్యక్షులు గండేపల్లి వెంకట్రావు, కోశాధికారి కొమ్మనాపల్లి వాసుదేవరావు. సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్టి టీం వై జంక్షన్‌తనిఖీ కార్యక్రమం

**విశాఖపట్నం ,ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:**ఎలక్షన్స్ లో భాగంగా ఎస్ఎస్టి టీం వై జంక్షన్ కోడలి లో ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో భాగంగా స్టేట్ ఎలక్షన్ అబ్జర్వర్ శుక్రవారం వై జంక్షన్ ఎస్ఎస్సి టీ తనిఖీ పాయింట్ను ,ఐ ఆర్ ఎస్ అధికారిని తనిఖీ కార్యక్రమం చేపట్టారు. ఈ తనిఖీలో విధులను నిర్వర్తిస్తున్న టీం లీడర్ , మరియు రెవెన్యూ ఆఫీసర్ సిహెచ్ రామనారాయణ ఆధ్వర్యంలో వై జంక్షన్ కూడలి లో వాహనాలను తనిఖీ కార్యక్రమం లో రికార్డులను ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్ఎస్సి టీమ్ హెడ్ అయినటువంటి సిహెచ్ రామనారాయణ రెవిన్యూ ఆఫీసర్ మరియు హెడ్ కానిస్టేబుల్ అప్ప రావు తదితరులు విధులు నిర్వహిస్తున్నారు. వారి వెంట జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు మరియు సింహాచలం సిబ్బంది పాల్గొన్నారు.

# 76వ వార్డులో పుంజుకున్న వైసిపి వెనుక పడ్డ టిడిపి

గాజువాక ,మేజర్ న్యూస్ జీవీఎంసీ 76వ వార్డులో అనూహ్యంగా వైసిపి పుంజుకుంది టిడిపి వెనుకబడింది. దీనికి కారణం వార్డు కార్పొరేటర్ అని పలువురు టిడిపి నాయకులు బహిరంగనే చెబుతున్నారు. మొన్న జరిగిన నామినేషన్ ప్రక్రియలో టిడిపి కార్యకర్తలను కనీసం అవార్డు కార్పొరేటర్ పట్టించుకోవడంలేదని, ఎండలో వచ్చిన మహిళలను కూడా హీనంగానే చూసినట్టు పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకో రకంగా వార్డ్ కార్పొరేటర్ ప్రవర్తించడంతో అవార్డులో రోజురోజుకు టిడిపి గ్రాఫ్ క్షీణిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. వార్డ్ కార్పొరేటర్ ప్రవర్తనతో పల్లా విజయానికి






దూరమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు అంటున్నారు. వార్డు కార్పొరేటర్ పని తీరు బాలేదని దానివల్లే టీడీపీలో ఉన్న కార్యకర్తలు నాయకులందరూ పనిచేసేందుకు వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తుంది. కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు విజయానికి కార్పొరేటర్ గంధం అడ్డుగా ఉంటున్నారని పలువురు అంటున్నారు. ఈ మధ్యకాలంలో వార్డులో జరిగే ప్రతి సమావేశానికి చాలామంది గైర్హాజర్ అవ్వడానికి కారణం కార్పొరేటర్ అని కొంతమంది బహిరంగనే చెప్తున్నారు. ఇదే వార్డులో టిడిపి ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించిన వార్డు కార్పొరేటర్ పుణ్యమా అన్నిపూర్తిగా విఫలం అవుతున్నాయని పలువురు సీనియర్లు అంటున్నారు. ఈ విధంగా ఈ వార్డులో పరిస్థితి ఉంటే మే 13 జరగబోయే ఎన్నికలలో వార్డులో నుంచి టీడీపీ కీ ఓట్ శాతం తగ్గిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలుస్తుంది. ఇప్పటికైనా స్థానిక టిడిపి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు వార్డులో లోపాలను గుర్తించి కార్పోరేటర్ కు ఇస్తున్న ప్రాధాన్యత తగ్గిస్తూ టిడిపి ఓటు శాతం వార్డులో పెరిగే విధంగా కృషి చేయాలని పలువురు సీనియర్ నాయకులు, టిడిపి కార్యకర్తలు అభిమానులు అంటున్నారు.లైన్ మన్ పీతల నారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలి.

# స్ట్రాంగ్ రూమ్ లలో ఏర్పాట్లు పట్ల సంతృప్తి

విశాఖపట్నం, ఏప్రిల్ 26 :సాధారణ ఎన్నికలు – 2024 కోసం ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లలో జిల్లా యంత్రాంగం చేపట్టిన పటిష్టమైన, కట్టుదిట్టమైన ఏర్పాట్లపట్ల పార్లమెంటు నియోజకవర్గ సాధారణ పరిశీలకులు అమిత్ శర్మ, పోలీసు పరిశీలకులు అమిత్ కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆంధ్రా యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములను ఎన్నికల పరిశీలకులు జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. విశాఖపట్నం తూర్పు, ఉత్తర, దక్షిణ, భీమిలి, గాజువాక శాసనసభ నియోజకవర్గాలకు సంబందించిన స్ట్రాంగ్ రూములను, అక్కడ చేసిన ఏర్పాట్లను నిశితంగా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఇతర ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మాయ మాటలు చెప్పి మోసం చేసే వారికి బుద్ధి చెప్పండి.

**ప్రజలకు మేలు చేసే జగనన్నను గెలిపించుకుందాం....బొత్స ఝాన్సీ**

**ఎస్.కోట నియోజక వర్గంలో బొత్స ఝాన్సీ ప్రచారం.**

**హోరెత్తిన జామి గ్రామ పరిసరాలు.**

ఎస్ కోట, ఏప్రిల్ 26 స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తదితరులతో కలిసి ఎంపి అభ్యర్థి బొత్స ఝాన్సీ తొలుత జామి యల్లారమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. జామి మెయిన్ రోడ్ మీదుగా,రంభ వీధి, అల్లు వీధి ,మంగలి వీధి, పెద్దవీధి పడాల వీధి, బజారు వీధి తదితర ప్రాంతాల మీదుగా ఎస్సీ కాలనీ వరకు అత్యంత కోలాహలం మధ్యన, ఝాన్సీ గారి నుదుట తిలకమద్దుతూ, హారతులిస్తూ స్థానికులు తమ ఆడపచుకు స్వాగతం పలికారు. శ్రీమతి ఝాన్సీ గారి ప్రచారంతో జామి ప్రాంతమంతా హోరెత్తింది.ఈ సందర్భంగా రావి చెట్టు కూడలి వద్ద జరిగిన సభలో ఆమె ప్రసంగించారు.మన ఇంటి ముంగిటి కే సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్న జగన్ మోహన్ రెడ్డి గారిని మళ్లీ సి ఎం ను చేసుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు.ఈ మండల ప్రజలు చూపిన ఆదరణ మరచిపోలేనని, తనను ఆశీర్వదించి ఎంపి గా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.గత టిడిపి హయాం, జగనన్న ప్రభుత్వ పని తీరును బేరీజు వేసుకుని ఓటు వేయాలన్నారు.అర్హులు అయితే చాలు, అన్ని వర్గాల వారికి పథకాలన్నిటిని అందిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వాని కి తోడుగా ఉండాలని కోరారు. ఇచ్చిన మాటను నిలుపుకొనే వారిని గెలిపించి, ఓట్ల కోసం మాయమాటలు చెప్పి మోసం చేసే వారికి బుద్ధి చెప్పాలని



పిలుపునిచ్చారు.మీ అందరికీ అందుబాటులో ఉండే తనను, కడుబండి శ్రీనివాసరావు ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురుతెలుగు దేశం పార్టీ కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్ లో చేరారు.అంతకు మందు మార్గమధ్యలో కొత్తవలస మండలం ఎరవాని పాలెం ప్రాంతంలో ప్రజలు ఎదురొచ్చి స్వాగతం పలికారు. కొత్త సుంకరపాలెం ప్రజలు మద్ధతు తెలుపుతూ వైయస్ జగన్ ముఖ్యమంత్రి కావాలని బలంగా చెప్పారు

# ప్రచార బోర్డుల అనుమతి కొరకు జీవీఎంసీలో ప్రత్యేక డెస్క్ ఏర్పాటు

**జీవీఎంసీ కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ**

**విశాఖపట్నం ,ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** లోక్ సభ, ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ సాధారణ ఎన్నికలు 2024 ఎన్నికలలో పోటీ చేయుచున్న అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీలవారు ఎన్నికల ప్రచారములో భాగముగా గ్రేటర్ విశాఖపట్నం కార్పోరేషన్ పరిధిలో వున్న కార్పోరేషనుకు చెందిన ప్రచార బోర్డులు మరియు ఇతర అభ్యంతరములు లేని, వివాదాలు లేని, కోర్ట్ పరిధిలోలేని ఇతర ప్రదేశములో ఎన్నికల ప్రచార బోర్డులు ఏర్పాటు చేసుకొనుటకు ఇప్పటి వరకు సంబంధిత అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి వారి ద్వారా అనుమతి మంజూరు చెయ్యటం జరుగుచున్నది మరియు ఇందు నిమిత్తం కొత్తగా ప్రచార బోర్డుల అనుమతి కొరకు, అభ్యర్థులకు, రాజకీయ పార్టీల సౌలభ్యం కొరకు గాను దరఖాస్తులు స్వీకరించుటకు గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పోరేషన్ ప్రధాన కార్యాలయములో పోర్టికో వద్ద ఏర్పాటు చేసిన విభాగములో స్పెషల్ డెస్క్ ను కూడా ఏర్పాటు చేయడమైనది. ఈ విభాగము కార్యాలయ పని దినములలో ఉదయం 10. గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పని చేయును. ఇందుకు సంబందించిన వివరముల కొరకు 7396045405 ఫోన్ నెంబర్ నందు సంప్రదించ వలెను.



# ఆడారి ఆనంద్ విజయం పశ్చిమలో అవసరం



**విశాఖపట్నం ,ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ విజయం అత్యంత అవసరమని ఆడారి సతీమణి ఆడారి మాలతి అన్నారు. అలాగే ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ రాణి కి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పదేళ్లు వెనకబడిన నియోజకవర్గాన్ని

**ఆడారి మాలతి**

గత రెండున్నరేళ్లలో ?265 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు వివరించారు. 92వ వార్డు ఆఫీషియల్ ప్రాంతంలో వార్డ్ కార్పొరేటర్ జీవీఎంసీకో ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు, అధ్యక్షులు గొర్లెఅప్పలస్వామి నాయుడు ఆధ్వర్యంలో ఆమె విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణి చేసిన ఆమె, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. వార్డులో ప్రచారం చేస్తున్న ఆమెకు ప్రజల నుంచి నీరాజనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనతి కాలంలోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్టు వివరించారు. విద్య, వైద్యానికి సంబందించి అనేక మందికి ఆర్థిక సహకారం అందించినట్టు తెలిపారు. ఆడారి ఆనంద్ కి ఒక్క అవకాశం ఇచ్చి నియోజకవర్గం అభివృద్ధిని కోరుకోవాలని సూచించారు. అభివృద్ధిని చూసి ఓటు వెయ్యాలని కోరారు. వైసీపీ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారని, మరోసారి వైసీపీ ప్రభుత్వం రావాలంటే వైసీపీ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# 27వార్డులో ముమ్మర ప్రచారం..

**విశాఖపట్నం ,ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:**దక్షిణ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ ప్రచారం ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం 27వ వార్డు వైసిపి నాయకులు సర్వేశ్వర్ రెడ్డి, ఆధ్వర్యంలో దొండపర్తి జంక్షన్ లో కొలువుదీరిన శ్రీ ఎరుకుమాంబ ఆలయంలో పూజలు చేసి ప్రచార ర్యాలీ ప్రారంభించారు. ఆయనతో పాటు జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, మాజీ కార్పొరేటర్ రవిరాజు, పద్మనాభం అమ్మాజి తదితర ముఖ్య నాయకులు పాల్గొని వాసుపల్లి తో పాటు ఓటర్లను అభ్యర్థించారు. కూటమి కుండ బద్దలు కొడతామని, దక్షిణంలో అత్యధికంగా ఉండే మైనారిటీ ముస్లింలు క్రిస్టియన్ లు వైసీపీకి మాత్రమే ఓటు వేస్తున్నారన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే బిజెపితో జతకట్టిన టిడిపి జనసేన అసలు గుట్టు బట్టబయలు అయిందన్నారు. ప్రజల్ని ఇక మభ్య పెట్టలేరని జగనన్న అందించిన సంక్షేమ పథకాలే తమకు వెపన్ లా పనిచేస్తున్నాయాన్నారు. ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చిన వైసీపీ ప్రభుత్వానికి మళ్లీ గెలిపించుకోవడానికి ప్రజల



సంతోషంగా మద్దతు తెలుపుతున్నారని వాసుపల్లి గణేష్ కుమార్ వెల్లడించారు. 48 46 డిగ్రీల ఎండను కూడా లెక్క చేయనీ జన వాహిని బలం మాదని అన్నారు. అన్ని వార్డులో విస్తృతంగా వైసిపి ప్రచారాలు కొనసాగుతున్నాయన్నారు. కుమారుడు వాసుపల్లి సూర్య, కోడలు రాశి, మరోపక్క మా నాయకులు ద్రోణం శ్రీవాత్సవ్, మూగి శ్రీనివాస్ ఆయా వార్డుల్లో గడప గడపకు వెళ్లి ప్రజల్ని అభ్యర్థిస్తున్నారన్నారు. 27 వార్డు ప్రచారంలో గొల్లపు రఘు రాం, చిట్టిబోయిన శివ, అజయ, అశోక్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో విస్తృతంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ తనిఖీలు

**భారీగా పట్టుబడుతున్న మద్యం, నగదు**

**ఎఫ్.ఎస్.టి. నోడల్ అధికారి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్**

అనకాపల్లి, ఏప్రిల్ 26: మేజర్ న్యూస్ :జిల్లాలో ఎన్నికల ప్రచారాన్ని అన్ని పార్టీలు, అభ్యర్థులు వేగవంతం చేశారు. సభలు, సమావేశాలు, ర్యాలీలతో పాటు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఇదే స్థాయిలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమై ఎన్నికల నియమావళి అతిక్రమణలపై చర్యలు తీసుకుంటున్నారు. అదే విధంగా అనుమానాస్పదంగా వున్న ప్రాంతాలలో ఫ్లైయింగ్ స్క్వాడ్ ల ద్వారా తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. అక్రమ నగదు, మద్యం, కానుకల పంపకాలు ప్రలోభాలను పసిగట్టి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్ నేతృత్వంలో 54 ఎఫ్.ఎస్.టి. టీమ్ లు, 54 స్టాటిక్ సర్వైలన్స్ టీమ్ లు సోదాలు నిర్వహిస్తున్నారు. గత రెండు రోజులలో పాయకరావుపేట, మాడుగుల, ఎలమంచి నియోజక వర్గాలలో చేసిన తనిఖీలలో 165 అక్రమ మద్యం సీసాలు కనుగొన్నారు. మార్చి 16వ తేదీ నుండి జరిపిన తనిఖీలలో మొత్తం రూ.3 కోట్ల 25 లక్షల విలువైన అక్రమ నగదు, మద్యం తదితరాలు కనుగొని సీజ్ చేశారు. వీటిలో రూ.22.5 లక్షల నగదు, 2 కోట్ల 16 లక్షలవిలువైన మద్యం, 59 లక్షల గంజాయి, 2.6 లక్షల కానుకలు 22.9 లక్షల విలువైన నాటుసారా పట్టుకున్నారు.

# ఘనంగా గౌరీ పంచాయతన దేవస్థానంలో ఉంజల్ సేవ



అనకాపల్లి, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్: స్థానిక శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం నందు శ్రీ గౌరీ పరమేశ్వరుల శుక్రవారం 191వ ఉంజల్ సేవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవాలయ అర్చకులు అంపోలు గోపాల కృష్ణ శర్మ, పొందూరు సూర్య నారాయణ శాస్త్రి, శేషు, సాయి, వేదవిదులైన పండితులచే నిర్వహించారు. ఈ ఉంజల్ సేవలో పాల్గొన్న కాండ్రేగుల మురళీకృష్ణ చంద్రకళ దంపతులు, కుటుంబ సభ్యులు, అతిథులు శ్రీ గౌరీ గీత మహిళా మండలి, శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి, తుమ్మా పాత్రులు చక్రవర్తి ఆధ్వర్యంలో శ్రీ అన్నమాచార్య వాగ్దేయ వరదాయిని బృంద సభ్యులచే జానపద నృత్యాలు, శివ కీర్తనలు భక్తులను ఎంతగానో ఆ కొట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద్, పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**భీమిలిలో 17 నామినేషన్లుఆమోదం**

# 3 నామినేషన్లు తిరస్కరణ



భీమునిపట్నం, ఏప్రిల్ 26, మేజర్ న్యూస్ : 20–భీమునిపట్నం నియోజకవర్గం శాసనసభ ఎన్నికలకు 20 మంది అభ్యర్థుల నామినేషన్ వేశారు. అందులో 17 నామినేషన్లు ఆమోదించినట్లు ఎన్నికల అధికారి ఎస్. భాస్కరరెడ్డి శనివారంఒ ప్రకటనలో తెలిపారు. 3 నామినేషన్లు తిరస్కరించినట్లు తెలిపారు. గంటా రవితేజ టి డి పి. నుంచి నామినేషన్ వెయ్యగా ప్రధాన అభ్యర్థి గంటా శ్రీనివాసరావు నామినేషన్ అంగీకరించినందున గంటా రవితేజ నామినేషన్ పత్రములు తిరస్కరించారు. వైస్సార్సీపీ నుండి ముత్తంశెట్టి జ్ఞానేశ్వరి నామినేషన్ వేయగా ప్రధాన అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు నామినేషన్ అంగీకరించినందున ముత్తంశెట్టి జ్ఞానేశ్వరి నామినేషన్ తిరస్కరించారు. కాంగ్రెస్ పార్టీ ను నుండి అద్దాల స్వప్న నామినేషన్ వేయగా ప్రధాన అభ్యర్థిగా అద్దాల వెంకట వర్మ రాజు నామినేషన్ ను అంగీకరించడం వలన అద్దాల స్వప్న నామినేషన్ తిరస్కరించినట్లు తెలిపారు. 17 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.

# 29న పెంటమాంబ అమ్మవారి పండుగ



గాజువాక ,మేజర్ న్యూస్:పెదగంట్యాడ గ్రామ దేవత పెంటమాంబ అమ్మవారి పండుగ ఈ నెల 29 సోమవారం నాడు జరుగుతుందని పెంటమాంబ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పెంటమాంబ ఆలయ ప్రాంగణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు గోందేశీ అప్పల రెడ్డి, పులి రమణారెడ్డి, గోందేశీ మహేశ్వర్ రెడ్డి, సత్యరావులు మాట్లాడుతూ పెంటమాంబ ఆలయ వార్షికోత్సవం, అనుపు కార్యక్రమం ఘనంగా జరడానికి ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. నెల్లిముక్కు గ్రామపంచాయతీ ప్రజల ఆరాధ్య దైవం పెంట మాంబ అమ్మవారి పండుగ 14 గ్రామాల ప్రజలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారని ఈ సంవత్సరం కూడా ఈ ప్రాంత ప్రజల సహకారంతో ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ సంవత్సరం ఆలయ డైరెక్టర్లుగా బీసీ ఎస్సీ సామాజిక వర్గాల నుంచి యేల్లేటి శ్రీనివాసరావు, మొల్లి రమణ , గంట్యాడ పైడిరాజు లను ఆలయ కమిటీ లోకి తీసుకున్న మన్నారు. వచ్చే సంవత్సరం పండగ నాటికి మరికొన్ని సామాజిక వర్గాల నుంచి ఆలయ కమిటీ డైరెక్టర్ల గా తీసుకోని పండుగ కార్యక్రమలు ఘనంగా చేస్తామని తెలిపారు. ఉత్తరాంధ్రలోనే పేరు గాంచిన పెంటమాంబ అమ్మవారి పండుగ లో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు అందుకోవాలన్నారు. పండుగ పురస్కరించుకొని పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో పులి రాము ,పులి రాజా , పిట్ట బాంబు, పెంట రావు, ధర్మాల రామిరెడ్డి ,ముద్దుర్తి శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గీత నామినేషన్ ఆమోదం

పార్వతీపురం మన్యం జిల్లా ప్రతినిధి

బిజెపి అరుకు పార్లమెంట్ కూటమి(ఎంపీ) అభ్యర్థిగా కొత్తపల్లి గీత నామినేషన్ ఆమోదం తెలిపారు ఎన్నికలు అధికారులు.బిజెపి(ఉమ్మడి అభ్యర్థి)కొత్తపల్లి గీత బరిలో నిలిచారు. గత కొంతకాలంగా కొంతమంది కొత్తపల్లి గీత పై లేనిపోని దుష్ప్రచారం అవాస్తవాలు ప్రచారం చేసినప్పటికి నిజమే నెగ్గిందని కొత్తపల్లి గీత అభిమానులు అనుచరులు బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎంపీగా అరకు పార్లమెంట్ లో గిరిజనులకు సేవలందించిన గీత ఎదుగుదలను చూసి ఓర్వలేక కొందరు బిజెపి లోనే వుంటు గీత పై ఆరోపణలు చేసారని ఇవన్ని గీత జయించారని, ఈ ఎన్నికల్లో కొత్తపల్లి గీత బిజెపి కూటమి అభ్యర్థి గా విజయం సాధించి బోతున్నారని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## రావివలసలో ఘనంగా దేశతల్లి గుడి ప్రతిష్ట
### ఊరేగింపుగా తరలివెళ్ళిన భక్తులు



గరుగుబిల్లి, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రావివలస గ్రామంలో శుక్రవారం దేశతల్లిగుడి ప్రతిష్ట కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. దేశతల్లి గుడి ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అమ్మవారి గుడినుంచి ఊరేగింపుగా మేళ తాళాలతో భక్తులు పెద్దసంఖ్యలో దేశతల్లి గు డి ప్రతిష్ట కార్యక్రమంకు ఊరేగింపుగా తరలి వెళ్లారు. అనంతరం దేశ తల్లి గుడి ప్రతిష్ట కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్), జి సత్యనారా యణ, భానుమూర్తి, వెం కట నాయుడు, దామోదరనాయుడు, బంగారునాయుడు కుటుంబ సభ్యులు, వెం కటనాయుడు, ప్రసాద్, గ్రామ పూజారులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## రేపు ఎమ్మెల్యే అభ్యర్థి
## పుష్పశ్రీవాణి పలు గ్రామాల్లో ప్రచారం
### మండల వైసీపీ కన్వీనర్ ఉరిటి రామారావు, జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీనాయుడులు వెల్లడి

గరుగుబిల్లి, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాముల పుష్పశ్రీవాణితో పాటు పార్వతీ పురం మన్యం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజులు ఆదివారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించనున్నారని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మరియు , మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు , ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు లు తెలిపారు. ఈమేరకు శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. సాయంకాలం 4గంటలకు సుంకి, కొంకడివరం, సీతారాంపురం, దలాయివలస, ఉద్దవోలు గ్రామాల్లో ప్రచారం నిమిత్తం హజరు అవుతున్నారని పేర్కొన్నారు. ఈప్రచార కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, గృహసారదులు, హాజరు కావాలని ఎంపీపీ రామారావు, జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీనాయుడులు కోరారు.

## నల్లబోడ్లూరు గ్రామానికి చెందిన
## వైసిపి నాయకులు దేశం గూటికి



పలాస/మందస, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం మందస మండలం బహడపల్లి పంచాయతీ నల్లబోడ్లూరు గ్రామానికి చెందిన వైసిపి ముఖ్య కార్యకర్తలు వైసిపి నీ వీడి టిడిపి లో చేరిక. టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన పలాస నియోజకవర్గం సమన్వయకర్త వెంకన్న చౌదరి. గొరకల వాసు, గొరకల సూర్యనారాయణ, బొడ్డు మాధవ రావు, బొడ్డు లచ్చయ్య, బొడ్డు లోకానాదం, దున్న యమున, గొరకల చంద్రావతి తదితరులు పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో సాలిన జానకిరావు,దున్న కాములమ్మ, బొడ్డు వాసుదేవ్, బొడ్డు జగన్నాథం, బొడ్డు సోమేష్, కోట నీలకంఠం , తిమ్మల సందిష్, లబ్బ కూర్మారావు, బొడ్డు హేమావతి ,పందిరి పాపారావు, అందాల గిరి, సాలిన కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీకి బిగ్ షాక్
### దేశం పార్టీకి బంపర్ ఆఫర్



పలాస/మందస, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గం వజ్రపుకొత్తూరు మండలం గలరుడబద్ర పంచాయతీ మర్రిపాడు గ్రామం వైసిపి ఉప సర్పంచ్ కొల్లి వరలక్ష్మి తన అనుచరులు, కుటుంబ సభ్యులతో కలిసి వైసిపి నీ వీడి టిడిపి లో చేరారు. వైసిపి ప్రభుత్వంలో రైతులకు గిట్టుబాటు ధర లేకూండ చేసి మా ఉద్దానం జీడి రైతులకు నడ్డివిరిచేశారని, అనేక దపాలుగా మంత్రి అప్పలరాజు కు విన్నవించినా ఫలితం లేకపోయిందని , టిడిపి హయాంలో బస్తా 14 వేలు రూపాయలు ఉంటే వైసిపి ప్రభుత్వంలో 8 వేలు కు పడిపోయిందని. అధికారులు సాక్షిగా బస్తాకు వేయ్యి రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని. అందుకే వైసిపి నీ విడి టిడిపి లో చేరాం. ఒక మహిళగా శిరిషమ్మ కష్టాన్ని చూసి ఆమె వస్తే పలాస నియోజకవర్గం అబివృద్ధి లో పురోగతి కనిపిస్తోంది తెలిపారు.టిడిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన గౌతు శిరీష.కొల్లి వరలక్ష్మి ఉపసర్పంచ్, కొల్లి మల్లేశ్వరరావు, కొల్లి ఈశ్వరరావు, కొల్లి డిల్లీశ్వరి, కొల్లి జయమ్మ, రాపాక మాధవరావు, రాపాక మహాలక్ష్మి, రాపాక మౌనిక, రాపాక మోహనరావు, రాపాక వరలక్ష్మి, రాపాక తారకేశ్వరరావు, రాపాక చంద్రావతి, రాపాక జీవిత , కిక్కర వల్లభరావు, కిక్కర మణి, కిక్కర మానస తదితరులు పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సూరాడ మోహనరావు,పంచాయతీ అధ్యక్షుడు మురిపింటి నారాయణ, కొనేరి ఆదినారాయణ, కొనారి గణపతి, మురిపింటి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ దేశం పార్టీలో చేరిక



పలాస/మందస, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం. మందస మండలం కుంటికోట పంచాయతీ మాజీ సర్పంచ్ కొండల తిరుపతి రావు స్వచ్ఛందంగా తన అనుచరులు తో వైసిపి నీ వీడి టిడిపి లో చేరారు.పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన గౌతు శిరీష.కొండల తిరుపతి మాజీ సర్పంచ్ 50 మంది యువకులు చేరారు.

## సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం
### - సంక్షేమ సారధి జగనన్నను గెలిపిద్దాం
### - ఎమ్మెల్యే శంబంగి, ఎంపీ బెల్లాన

బొబ్బిలి, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బొబ్బిలి నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శంభంగి వెంకట చిన అప్పలనాయుడు, ఎంపి అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ కు శుక్రవారం 19 వ వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం వారంతా పర్యటించి అర్హులైన వారం దరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే మళ్ళీ ముఖ్యమంత్రి జగనన్న కావాలని బొబ్బిలి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. 2019 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను శత శాతం అమలు చేసి నవరత్నాల రూపంలో సంక్షేమాన్ని ప్రజలకు అందించి ఎన్నికలకు వెళ్తున్నామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు



హక్కును ఫ్యాను గుర్తుపై వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శంభంగి, ఎంపి అభ్యర్థి బెల్లాన కు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారి టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, వైస్ చైర్మన్ చెలికాని మురళి, రమాదేవి జెసిఎస్ కన్వీనర్ విశ్వేశ్వర రావు, ఆయా కౌన్సిలర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర సాహిత్య సమ్మేళనంలో గౌరీ నాయుడుకి ఘన సత్కారం



ఎల్ కోట, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: కొత్తన్నపేట గ్రామానికిచెందిన యువ రచయిత, సాహితీవేత్త డాక్టర్ కిలారి గౌరీ నాయుడుకి విశాఖపట్నంలో నిర్వహించిన ఉత్తరాంధ్ర సాహిత్య సమ్మేళనంలో సాహితీ సత్కారం జరిగింది. ఆంధ్ర విశ్వ కళాపరిషత్ మరియు పరిశోధనా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో గురు వారం ఆంధ్ర విశ్వవిద్యాలయం సెమినార్ హాల్లో నిర్వహించిన సాహిత్య రంగ ప్రతినిధుల సదస్సులో పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర సాహిత్యంలో సామాజిక చైతన్యం అనే అంశంపై గౌరీ నాయుడు అతిథి ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో పాల్గొని కవితా గానం చేశారు. ముగింపు సభలో సదస్సు సంచాలకులు ప్రొఫెసర్ అయ్యగారి సీతారత్నం, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాజశేఖర్, సాహిత్య రత్న అయ్యల సోమయాజుల ప్రసాద్, కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నరసింహారావు తదితరులు గౌరీనాయుడుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాహిత్య రంగ చర్చా వేదిక సదస్సుకి సమన్వయకర్తగా కూడా వ్యవహరించారు. సాహిత్య, సంగీత, సాంస్కృతిక, కళా రంగాలలో గౌరీ నాయుడుకి గుర్తింపు లభించడం పట్ల గ్రామ పెద్దలు, సాహిత్య, సాంస్కృతిక సంస్థల కార్యవర్గ సభ్యులు, ఉత్తరాంధ్ర రచయితలు, కళాకారులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

## వుమ్మడి పార్టీ అభ్యర్ధిని కోళ్ల నివాసంలో బీజేపీ నాయకుల ఆత్మీయ సమావేశం

ఎల్ కోట, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: శృంగవరపుకోట నియోజకవర్గ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి గారి నివాసంలో శుక్రవారం బీజేపీ నాయకుల ఆత్మీయ సమావేశం జరిగింది ఈ సమావేశం లో విశాఖ పార్లమెంట్ జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీ మేడపాటి రవీంద్ర బిజెపి జిల్లా ఇన్చార్జి పుట్టా గంగయ్య , బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరంగం దానేశ్వరరావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు డా.చొక్కాకుల జగదీశ్వరి , బిజెపి నియోజకవర్గం కో ఆర్డినేటర్ చొక్కాకుల అప్పారావు గారు సారథ్యంలో రోజు ఎల్.కోట నందు తెలుగుదేశం, జనసేన, బిజెపి నియోజకవర్గం ఉమ్మడి కూటమి అసెంబ్లీ అభ్యర్థిని కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో సమావేశం ఈ సందర్భంగా లలిత కుమారి మాట్లాడుతూ రాష్ట్ర పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఏకమయ్యారని, మనమందరం కూడా కలిసికట్టుగా పనిచేసి ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తీసుకురావాలని, దేశానికీ నరేంద్ర మోడీ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం అవసరమని తెలిపారు. పవన్ కళ్యాణ్ కూడా రాష్ట్ర భవిష్యత్ ని దృష్టిలో పెట్టుకొని ఒక మెట్టు దిగడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్.కోట టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చొక్కాకుల మల్లు నాయుడు, మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, వేపాడ మండలం పార్టీ అధ్యక్షులు లట్టల పవన్ కుమార్, కన్వీనర్ గోకేడ సత్యారావు,



ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షుడు క.రూపేష్ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు సిహెచ్.ఆర్. కె.ప్రసాద్, వేపాడ మండలం కిసాన్ మోర్చ అధ్యక్షులు బోజంకి రమేష్, జామి మండల పార్టీ అధ్యక్షుడు రాయవరపు ఆదిలక్ష్మి, ఎల్.కోట చొక్కాకుల అప్పారావు, కొత్తవలస మునగపాక త్రినాధ్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు గిడుతూరి సత్యనారాయణ, జిల్లా కార్యవర్గసభ్యులు బొడ్డు సత్యనారాయణ, గోకాడ మహేష్, జామి భాస్కర్, బీశెట్టి దాశరథి, బిజెపి నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సహకరించండి సేవ చేసుకుంటా



అక్కయ్యపాలెం, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు పోర్ట్ స్టేడియంలో 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజుతో కలిసి మార్నింగ్ వాక్ నిర్వహించి ప్రచారం చేశారు.సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి సహకారంతో విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 400 కోట్ల పైబడి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన రహేజా గ్రూప్ వారి ఇనార్బిట్ మాల్ లో మన విశాఖ ఉత్తర నియోజకవర్గంలో సుమారు 1500 కోట్లతో పెట్టుబడితో తీసుకురావడం జరిగిందని అంతేకాకుండా భారీ కన్వెన్షన్ హాల్ ఐటి టవర్స్ నిర్మాణం జరగనున్నాయని అన్నారు. తద్వారా సుమారు 15 వేల మంది ఉపాధి పొందే అవకాశం ఉందని ఆయన అన్నారు. కావున ఈ ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిక్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఆనంద్ సింగ్,డైరెక్టర్స్ రాయుడు శ్రీను,కె.సుశీల, బల్ల శ్రీను,ఎం. సునీల్, అంబటి శైలేష్,పలువురు సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమయపాలన పాటించి గరిష్ట వేతనం పొందండి
### - ఏ పీ ఓ మండల గౌరీనాథ్ వెల్లడి
### - పనులు జరిగిన ప్రదేశంలో వేతన దారులకు తగు సూచనలు అందజేసిన ఏపీవో గౌరీనాథ్

గరుగుబిల్లి, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులు సమయపాలన పాటించి సరైన వేతనం పొందాలని మండల ఉపాధిహామీ పథకం ఏ పీ ఓ మండల గౌరీనాథ్ వెల్లడించారు. మండల పరిధిలోని కొంకడివరం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భముగా పనుల్లో పాల్గొన్న వేతనదారులకు సంబంధించిన మస్తర్లును పరిశీలిం చడంతోపాటు తగు సూచనలు సలహాలను అందజేశారు. అనంతరం ఏపీవో గౌరీనాథ్ మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల గరిష్ట వేతనం 300 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. మస్తర్లు నిర్వహణ, పనులకు వచ్చే వేతన దారుల హాజరును ఎన్ ఎం ఎస్ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాల్సి ఉందన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో వేతన దారులు ఉదయం 6 నుంచి పదిన్నర గంటలవరకు ,



అదేవిధంగా మధ్యాహ్నం నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు పనుల్లో పాల్గొ నాలని పేర్కొన్నారు. పనులు జరిగిన ప్రదేశంలో స్థానికంగా లభ్యమైన వనరులను సమ కూర్చుకుని టెంట్ లను వేసుకోవా లని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొనే వేతన దారులు వడదెబ్బకు గురికాకుండా ఉండేలా తగు జాగ్రత్తలు తీసు కోవాలని తెలియజేశారు.

## సంక్షేమ పథకాలు ఆనాడు స్వర్గీయ ఎన్టీఆర్ ప్రజల కోసం ఏర్పాటు
### : రాష్ట్ర మాజీ మంత్రి చీపురుపల్లి ఉమ్మడి కూటమి అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు

గుర్ల, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: శుక్రవారం మండలంలో భూపాలపురం, నడుపూరు, ఆనందపురం గ్రామాల్లో ఉపాధి వేతన దారులు పనిచేసే చెరువు ల్లో వెళ్లి అక్కడ తెలుగుదేశం పార్టీ ప్రచార సభలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రజలకు ఏర్పాటు చేసేది తెలుగుదేశం ప్రభుత్వం అన్నారు. ఈ పథకాలు నిన్న మొన్న వచ్చిన కాదన్నారు అప్పట్లో స్వర్గీయ మాజీ సీఎం నందమూరి తారకరామారావు నిరుపేదల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత రైతుల కోసం సాగునీరు తాగునీరు తోపాటు యువతకు ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు అదేవిధంగా మభ్యపెట్టడం మాయ మాటలు చెప్పడం తనకు చేతకాదు అన్నారు. నిరుపేదలందరూ సేవలు అందించి అందరికీ అందుబాటులో ఉండి మరింత సేవలు అందిస్తున్నారు రానున్నది తెలుగుదేశం ప్రభుత్వం అని ఆయన అన్నారు రోడ్లు విద్య వైద్యు త్ తదితర వాటికి ప్రత్యేకంగా నిధులు కేటాయించే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుంది అన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరిక నడుపూరు మాజీ సర్పంచ్ కోట్ల అప్పలనాయుడు. కృష్ణ రాము అప్పలనాయుడు తదితరులంతా వైయస్సార్ పార్టీ విడిచి తెలుగుదేశం పార్టీ కండువా రాష్ట్ర మాజీ అధ్యక్షులు కిమిడి కళా వెంకట్రావు సమక్షంలో పార్టీ



కండువా కప్పుకున్నారు. ఆనందపురం మాజీ సర్పంచ్ రెడ్డి సూర్య నాయుడు తన అనుచరులతో వైఎస్ఆర్ పార్టీ విడిచి తెలుగుదేశం పార్టీలో చేరారు వీరంతా పార్టీకి విధేయులుగా ఉంటూ పార్టీని అభివృద్ధి చేస్తూ ప్రజలకు మరింత సంక్షేమ అభివృద్ధి చేరే విధంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సిహెచ్ మహేశ్వర రావు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కార్యదర్శి సన్యాసినాయుడు కిరణ్ కుమార్ రాజు రామకృష్ణ సత్యం మాస్టర్ పిల్ల అప్పలనాయుడు కిలారి సూర్యనారాయణ బంగారు నాయుడు కోట్ల త్రినాధ్ బుర్లె స్వామి నాయుడు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ జనసేన నుండి
## పలువురు వైసీపీలో చేరికలు



అక్కయ్యపాలెం, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు సమక్షంలో 24వవార్డు గాంధీనగర్ కు చెందిన బిజెపి, జనసేన నుండి పలువురు యువకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కె కె రాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కె కె రాజు గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ అభివృద్ధికి ఆకర్షితులై నేడు పార్టీలో చేరిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి ఈ ఎన్నికల్లో వైసీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పేడాడ రమణ కుమారి, మువ్వల సంతోష్ కుమార్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# నవరత్నాల పేరిట మోసం
### దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష



పలాస/మందస, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: పలాస నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష మాట్లాడుతూ నవరత్నాలు పేరిట సీఎం జగన్ ప్రజలకు మోసం చేశారని అన్నారు. ఆమె స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ.. గడచిన ఐదేళ్లలో రెండు లక్షల కోట్ల మద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే అమ్మి రూ.40 వేల కొట్లు దోచుకొని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిందని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడంలో వైసీపీలు విఫలమయ్యా యన్నారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సాధ్యమని ప్రచారంలో అన్నారు.

## వైసీపీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు

పలాస/మందస, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: పలాస నియోజవర్గం బంటుకొత్తూరు పంచాయతీ, కేశుపురం గ్రామం నుండి సుమారు 40 మంది యువకులు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి డాక్టర్ సీదిరి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.. పార్టీ విధానాలు నచ్చి మంత్రి డాక్టర్ సీదిరి పలాస మండలానికి చేసిన అభివృద్ధిని చూసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు యువకులు తెలిపారు. తెలుగుదేశం పార్టీ వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందలేదని, అరచక వాదులు వలన ఈ ప్రాంతం అభివృద్ధి చెందదని అందుకే యార్లగడ్డ శిరీషాకు ఓటు వేయడం ఇష్టం లేకనే ఈరోజు మంత్రి డాక్టర్ సీదిరి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని యువకులు తెలిపారు.

## ఉపాధి వేతనదారులు ఉసురు
## తీస్తున్న వైసీపీ ప్రభుత్వం
### దేశం పార్టీ అభ్యర్థి గౌతు శిరీష



పలాస/మందస, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: జాతీయ ఉపాధి హామీ వేతనదారులు మండుటెండల్లో ఇబ్బందులు పడుతున్నా పాలకులకు పట్టడం లేదని, వడదెబ్బకు గురవకుండా కనీస చర్యలు చేపట్టడం లేదని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష విమర్శించారు. ప్రజాగళం బాబు సూపర్ సిక్స్ ప్రచారాన్ని శుక్రవారం ఉదయం. పలాస లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉపాధికూలీలకు మేలు జరుగుతుందని, సూపర్ సిక్స్ పథకాలతో మహిళలు మహారాణులు కావచ్చని చెప్తూ పథకాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండుతున్న ఎండలతో ఉపాధి కూలీలు అల్లాడిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కనీసం షెడ్లు కూడా వేసే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్డియే హయాంలో గత టీడీపీ పాలనలో మాదిరిగా అదనపు వేతనంతో పాటు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు కింజరాపు రామ్మోహన్ నాయుడును ఎంపీగా, ఎమ్మెల్యేగా గౌతు శిరీష అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ. జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

పలాస/మందస, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గం పలాస మండలం లక్ష్మీపురం బిడ్జి సమీపంలో జాతీయ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయాలపాలయ్యారు. విషయం తెలుసుకున్న నేషనల్ హైవే అంబులెన్స్ సిబ్బంది, పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మందస మండలంలో ఎన్నికల ప్రచారం జోరు



పలాస/మందస, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా. పలాస నియోజకవర్గం మందస మండలం లో ఈ రోజు కొత్తపల్లి,ముకుందపురం, బాలాజీపురం, సిద్దిగాం రాధాకృష్ణపురం గ్రామాల్లో ఇంటింటికి ప్రచారంలో భాగంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కి సంబంధించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గౌతు శిరీషమ్మ ని ఎమ్మెల్యేగా గెలిపించాలని, శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థి రామ్మోహన్ నాయుడుని ఎంపీగా గెలిపించి తద్వారా చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రి చేయాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి చెందాలన్న,యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలన్న చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి కావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు గారు అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్‌లో ల్యాండ్ లైన్ నెంబర్లు

### జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** ఎన్నికల ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ లో ల్యాండ్ లైన్ 08922–797120, 08922–797124 నెంబర్ల ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి తెలిపారు. ఈ నెంబర్లకు ఫోన్ చేసి మోడల్ కోడ్ ఉల్లంఘన పై ఫిర్యాదులు చేయవచ్చని,, ఎన్నికల సమాచారాన్ని పొందవచ్చన్నారు. అదే విధంగా ఎన్నికల ఫిర్యాదులను ప్రజా యాప్ సి విజిల్ ద్వారా కూడా స్వీకరిస్తున్నామని, ఈ యాప్ కోసం ఆండ్రాయిడ్ ఫోన్ లో కెమెరా ఆప్షన్ ఉండాలని, ఫోటోలు, ఆడియో, వీడియో లను, మోడల్ కోడ్ ఉల్లంఘన లైవ్ రిపోర్టింగ్ ను ఈ యాప్ ద్వారా పంపవచ్చునని తెలిపారు. ముందుగా రికార్డ్ చేసిన ఫోటో లు, వీడియో లు ఈ యాప్ లో అనుమతించబడవని స్పష్టం చేశారు. ఫిర్యాపు అందిన 100 నిమిషాల్లో క్షేత్ర స్థాయిలో విచారించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవ డం జరిగు తుందన్నారు. ఫిర్యాదు దారు వారి పేరు, ఫోన్ నెంబర్ రాయవ చ్చునని, లేకపోయినా ఫిర్యాదును స్వీకరించి చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ఫిర్యాదుల కోసం 24/7 పని చేసే 1950 టోల్ ఫ్రీ నెంబర్ పని చేస్తోందని తెలిపారు.

## లోక్ సభకు మూడు నామినేషన్‌లు తిరస్కరణ



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** లోక్ సభ ఎన్నికలకు సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి, పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్.నాగలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ల పరిశీలన జరిగింది. ఈ సందర్భంగా పరిశీలన అనంతరం నిబంధనల ప్రకారం మూడు నామినేషన్ లు తిరస్కరిస్తూ రిటర్నింగ్ అధికారి నిర్ణయించారు. కలిశెట్టి రామలక్ష్మి, బెల్లాన వంశీకృష్ణ, ఇప్పిలి అప్పల నాయుడు నామినేషన్ లు తిరస్కరించారు. నియోజకవర్గంలో మొత్తం 18 నామినేషన్ లు దాఖలు కాగా 15 సక్రమంగా వున్నట్టు పేర్కొన్నారు. జిల్లాలో 7 అసెంబ్లీ నియోజక వర్గాల ఎన్నికలకు సంబంధించి మొత్తం 105 నామినేషన్ లు దాఖలు కాగా ఇందులో 83 సక్రమంగా వున్నట్టు ఆయా నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు తెలిపారు. రాజాం లో 12 నామినేషన్ లకు 10, బొబ్బిలి లో 13 నామినేషన్ లకు 9, చీపురుపల్లి లో 13 నామినేషన్ లకు 8, గజపతినగరంలో 15 నామినేషన్ లకు 13, నెల్లిమర్ల లో 16 నామినేషన్ లకు 13, విజయనగరంలో 20 నామినేషన్ లకు 16, ఎస్.కోటలో 16 నామినేషన్ లకు 14 సక్రమంగా వున్నట్టు నిర్ధారించారు.

### వైకాపాకు బేజారు తలలు పీక్కుంటున్న

## వైసీపీ నేతలు, నాయకులు

### సారవకోట మండలంలో వైకాపా పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి వలసలు జోరు



**సారవకోట, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** కరడసింగి జగన్నాధపురం పంచాయతీ సారవకోట మండలం,కరడసింగి జగన్నాధపురం పంచాయతీ మాజీ సర్పంచ్ సింగారి మల్లయ్య మరియు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకురాలు గొర్రెబంద తారమ్మ తో పాటు 60 కుటుంబాలు వైకాపా పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరిన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన మన ప్రియతమ నాయకులు ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బగ్గు రమణమూర్తి, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ ఈ కార్యక్రమం లో జనసేన ఇంచార్జీ బలగ ప్రవీణ్,మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, సాధు కృష్ణారావు, సురవరపు తిరుపతిరావు, బోర తాతయ్య, పిల్కా నంద కిషోర్, కోన వెంకటేష్ దువ్వూరి జయరాం, ఇసై నాగరాజు, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గౌతు వద్దు.. సీదిరి ముద్దు



**పలాస/మందస, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** మందస మండలం రాంపురం గ్రామం లో సుమారు 40 కుటుంబాలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి, ప్రతి ఇంటికి అందిస్తున్న సంక్షేమం చూసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం 2024 రాబోయే ఎన్నికల్లో పలాసలో విజయఢంకా మోగించనున్న రాజన్న ( అప్పల రాజు) యార్లగడ్డ వారి నిలకడలేని మాటలతో పొసగని పొత్తులతో, అణిచివేత ధోరణితో విసుగెత్తిన ప్రజలు పలాస లో మా నమ్మకం నువ్వే రాజన్న అంటూ, మేమంతా నీ వెంటే... వైయస్ఆర్‌సీపీ వైపే ఉన్నామని తేల్చి చెప్పిన రాంపురం గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొట్టి ధర్మారావు, క్లస్టర్ ఇంచార్జ్ దున్న హరికృష్ణ, మాజీ సర్పంచులు వాసు, సాంబమూర్తి, నాయకులు రాజారావు జనార్ధన్ రావు, ఢిల్లేశ్వర రావు, రామారావు, సంతోష్, సురేష్, రమేష్‌ను పాల్గొన్నారు

## జేడికి ప్రాణహాని..



**అక్కయ్యపాలెం, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** ప్రాణహాని వుందని సీపీ కి ఫిర్యాదు చేసిన జేడి లక్ష్మీనారాయణ.జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వి.వి(జేడి) లక్ష్మీనారాయణ తనను అంతమొందించేందుకు విశాఖపట్నంలో కుట్ర జరుగుతోందన్న విశ్వసనీయ సమాచారం మేరకు విశాఖపట్నం పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.

## ఉపాధి పనులు పరిశీలించిన పంచాయతీ కార్యదర్శి

### - వేతనదారులకు సంబంధించిన మస్టర్లు పరిశీలించిన కార్యదర్శి భాస్కరరావు
### - ఎండలు తీవ్రత కారణంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**గరుగుబిల్లి, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గొట్టివలస గ్రామంలో చేపడుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను శుక్రవారం గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతి భాస్కరరావు పరిశీలించారు. ఈమేరకు గ్రామ పంచాయతీ పరిధిలోని చవకబంద లో చేపడుతున్న ఉపాధి పనులను పరిశీలించిన అనంతరం వేతన దారులకు సంబంధించిన మస్టర్లను పరిశీలించారు. అదేవిధముగా ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులు తగు జాగ్రత్తలు తీసు కోవాలని పంచాయతీ కార్యదర్శి భాస్కరరావు సూచించారు. అదేవిధంగా ఉపాధిహామీ పథకం అధికారులు ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేపడితే వేతనం గిట్టుబాటు అవుతుందని పేర్కొన్నా రు. ఈపరిశీలనలో ఉపాధి హామీ పథకం క్షేత్రసహాయకులు నల్ల సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

## వైసీపీ నేతలు అందరూ దోచుకోవడం దాచుకోవడం పనిలో ఉన్నారు

### పలాస అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గౌతు శిరీష

**పలాస/మందస, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** ప్రజలను ఎల్లకాలం మోసం చేయడం సాధ్యపడదని తెలుసుకోవాలని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి పలాస అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గౌతు శిరీష హితవు పలికారు. ప్రజలుచైతన్యవంతులను పదే పదే మోసం చేసేవాళ్లకు 2024 తగిన గుణపాఠం చెబుతారన్నారు. ప్రాంతాల్లో శుక్రవారం పలాస నియోజకవర్గం పలాస మందస మండలం పరిధిలో ఉన్న గ్రామాల్లో ఎన్నికల ప్రచారం పాల్గొని ప్రసంగించారు. ఎన్నికలకు ముందు జరిగిన గులకరాయి హత్యాయత్నం సంఘటన చూస్తే మీకేమైనా గుర్తుకు వస్తుందా అని ప్రశ్నించగా కోడి కత్తి అంటూ అరిచారు. ఎన్నికలకు ముందు ఇలాంటి డ్రామాలకు, ఆ డ్రామాలకు తెర తీసే నాయకులకు కూడా కాలం చెల్లిందని చెప్పారు. ఆస్తులను అమ్మేసి, తాకట్టు పెట్టి తెచ్చిన సొమ్మును బటన్ నొక్కి పంచుతూ అదేదో ఘనకార్యంలా వైఎస్ జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారని చేస్తున్న అప్పులకు అంతం ఎక్కడుందని ప్రశ్నించారు. సంపద సృష్టించి సంక్షేమ పథకాలను అమలు చేస్తే మరింత మిన్నగా వాటిని అందించవచ్చని తెలిపారు. సంపద సృష్టించి సంక్షేమాన్ని పెంచుతాం కూటమి అధికారంలోకి వస్తే సంక్షేమం ఆగిపోతుందని. వైఎస్ జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇప్పుడు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలకు అదనంగా ఇంకా అనేక పథకాలను ప్రవేశపెడతామని వివరించారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డిలా కోతలు లేకుండా పథకాలను అందించడం టిడిపి నేతలు వల్లే అవుతుందన్నారు. మద్యనిషేధం చేశాకే ఓటు అడుగుతానని నమ్మ బలికి 3–4 రేట్లు ధరలు పెంచి ఆ అలవాటున్న పేద ప్రజలపై భారీ భారాన్ని మోపారని తెలిపారు. టిడిపి చేసిన అభివృద్దే టిడిపి నేతలు కి స్వాగతం పలుకుతోంది పలాస నియోజకవర్గంలో ఎక్కడకు వెళ్లినా 2014–19లో మంత్రిగా చేసిన అభివృద్దే కనిపిస్తోందని, వైసిపి 2019 ..2024 గడిచిన ఐదేళ్లలో మాటలు తప్ప చేతల్లో ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదని పేర్కొన్నారు. దారి పొడవునా మంగళ వాయిద్యాలతో పూల వర్షం కురిపిస్తూ చాటిన అభిమానానికి బదులుగా గెలిచిన తర్వాత అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానన్నారు. ఇళ్ల నిర్మాణం, జెట్టి, తాగునీటి సమస్య తదితర సమస్యలన్నీ పరిష్కరిస్తానని చెప్పారు. ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చూపిస్తానని, వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం

**పలాస/మందస, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** ప్రజల కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పుట్టిందని వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక సకల వసతులతో ఐదు ప్రభుత్వ ఆసుపత్రులు పూర్తయ్యాయి, పన్నెండు ఆసుపత్రులు మరో రెండేళ్లలో పూర్తి కాబోతున్నాయిబీ దశాబ్దాల నాటి ఉద్దానం సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికిందిబీ రాష్ట్ర వ్యాప్తంగా పదివేలకు పైగా విలేజ్ క్లినిక్కులు ప్రారంభమయ్యాయిబీ 'నాడు – నేడు' కింద దాదాపు పన్నెండువేల ఆసుపత్రుల రూపురేఖల మారాయిబీ 58 వేల వైద్య సిబ్బంది నియామకం జరిగిందిబీ ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్య సురక్ష వంటి పథకాలు విజయవంతంగా నడుస్తున్నాయి. 'ఆరోగ్య శ్రీ' కార్డు ఉన్న వారికి అవసరాన్ని బట్టి ఆంధ్రప్రదేశ్ తో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోని ఏ ప్రైవేటు ఆసుపత్రిలో అయినా 'ఆరోగ్య శ్రీ' ద్వారా 25 లక్షల రూపాయల వరకు చికిత్స చేయించుకునే సౌలభ్యం కలిగింది. వైద్య రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి. రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలు, వారి అనుకూల మీడియా 'రాష్ట్రంలో అభివృద్ధి లేదు, లేదు' అంటూ హోరెత్తిస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మే చదువుకున్న నిరక్షరాస్యులకు తప్ప రాష్ట్రంలోని ప్రతీ ప్రాంతంలో సామాన్యులకు కళ్ల ముందు కనిపిస్తూన్న మార్పు.

**అదే గత టిడిపి ప్రభుత్వం....**

2016–17 లో ఎకరా యాభై లక్షల నుంచి నాలుగుకోట్ల రూపాయల మధ్య ధరకు ఇండో యూకే హాస్పిటల్ కోసం నూట యాభై, బీఆర్ శెట్టి మెడికల్ కాలేజీ కోసం వంద, బసవతారకం కేన్సర్ హాస్పిటల్ కోసం పదకొండు, ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి కోసం పన్నెండున్నర, కిమ్స్ ఆసుపత్రి కోసం నలభై ఎకరాల భూమిని అమ్మాలని నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం నిర్దేశిత సమయంలో పనులేవీ చేయలేదని ప్రస్తుత ప్రభుత్వం ఇండో యూకే హాస్పిటల్ భూ కేటాయింపును రద్దు చేసింది.(కాగ్ రిపోర్టులో కూడా ఈ విషయం ఉంది). బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి తప్ప మిగతా ఆసుపత్రుల ఏర్పాటు ఏ దశల్లో ఉన్నాయో కూడా తెలీదు. కానీ ప్రస్తుత ప్రభుత్వం – పేదల కోసం జిల్లాకొక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలనే లక్ష్యంతో వాటికి అవసరమైన అనుమతుల నుంచి వాటిని పూర్తి చేసి ఆరంభించడం వరకు ఎక్కడా రాజీ పడకుండా చిత్తశుద్ధితో పని చేస్తోంది. కానీ గత ప్రభుత్వం – కేవలం కొందరు మాత్రమే భరించగల ప్రైవేటు ఆసుపత్రుల(బసవతరకం క్యాన్సర్ ఆసుపత్రి మినహా) కోసం, అవి కూడా అమరావతిలో మాత్రమే ఏర్పాటయ్యేలా చూపించిన చొరవలో పదో వంతు కూడా ప్రభుత్వ వైద్య రంగం పట్ల చూపించలేదు. ఈ తేడాను అర్థం చేసుకోగలిగిన వారెవరికైనా – 2024 లో జరగబోయే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్ని 'పేదలకు, పెత్తందారులకు మధ్య జరగబోయే యుద్ధం'గా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎందుకు పేర్కొన్నారో స్పష్టంగా అర్థమవుతుంది. పేదలకు మాత్రమే కాదు, జేబులు గుల్ల చేసే ప్రైవేటు ఆసుపత్రులకు కాకుండా ఉచితంగా వైద్యం చేయించుకునేందుకు సకల సౌకర్యాలతో మాకు ఎన్నో ప్రభుత్వ ఆసుపత్రులున్నాయనే ధైర్యం రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి కలగాలంటే వైఎస్ఆర్.

## పెదగుడబ, చినగుడబ గ్రామాల్లో పోలీసుల కవాతు

### - ఎస్ ఐ వై అమ్మనరావు ఆధ్వర్యంలో పోలీసుల కవాతు
### - ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా పోలీసుల కవాతు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతా వరణంలో ఎన్నికల జరిగేందుకు వీలుగా పలు గ్రామాలలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం పెదగుడబ, చినగుడబ గ్రామాల్లో మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వై అమ్మనరావు ఆధ్వర్యంలో సి ఆర్ పి ఎఫ్ పోలీసులతో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై అమ్మన రావు మాట్లాడుతూ ఎన్నికల్లో శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటుహక్కు ను వినియోగించు కోవాలని కోరారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రజల భద్రతకు భరోసా కల్పించేం దుకు కవాతు నిర్వహించామన్నారు. ఎన్నికలు ప్రశాంతం గా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. అదేవిధంగా సమస్యాత్మక , అతి సమస్యాత్మక గ్రామాలను గుర్తించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో పలు విభాగాలకు చెందిన పోలీసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయానికి చింతాడ ప్రచారం



**కొత్తూరు, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** పాతపట్నం వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే రెడ్డి శాంతి విజయానికి కొత్తూరు కోపరేటివ్ చైర్మన్ చింతాడ సూర్య నారాయణ తన అనుచరులతో శుక్రవారం మెట్టూరు బిట్ 2లో పరిది లో గల గిరిజన గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మెట్టూరు బిట్ 2 పంచాయితీ పరిధి లొంగుడ్డి, సోలిపి గ్రామాలను పర్యటిస్తూ ఫ్యాన్ గుర్తుకి ఓటేసి రెడ్డి శాంతిని గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి అమలు చేసిన వాలంటీర్లు వ్యవస్థ ద్వారా ఎటువంటి అవినీతి లేకుండా ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నా రని చింతాడ అన్నారు.ప్రచారంలో ఇంటింటికి వెళ్లి శాంతమ్మ కు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ యార్లంకి ధర్మారావు, ఒండ్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర ,మండల కార్యదర్శి వరాహలింగం తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వైసీపీ లో చేరిక

మెట్టూరు బిట్ 1 పంచాయితీ ఉప సర్పంచ్ బర్రి తేజోవతి గొర్లె సురేష్, బి నేతాజీ, రాజశేఖర్ తో పాటు పలు కుటుంబాలు వైసీపీ లో చేరారు. వీరిని పార్టీ కండువా వేసి పార్టీలోనికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి పార్టీ లోనికి ఆహ్వానించారు. ఈ పంచాయితీ పరిది బర్రిపేట వీధికి చెందిన రౌతు సోమేశ్వరరావు అదపాక శేషగిరి, కృష్ణారావు ,ఊయిక షణ్ముఖరావు యూత్ సభ్యులు పార్టీలో చేరారు. దుగ్గుపురం వీధికి చెందిన సవాలాపురపు బాలు రాగోలు ఆదినారాయణ ఆధ్వర్యంలో పలువురు పార్టీ లో చేరారు. కార్యక్రమంలో చింతాడ సూర్యనారాయణ, బూర్లె శ్రీనివాసరావు, గొంటి రమేష్, బూర్లె ఉమా శంకర్



## నర్సిపురంలో ఇంటింటా ఎన్నికల ప్రచారంలో గౌతు శిరీష



**పలాస/మందస, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం మందస మండలం నరసింగపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష కి పెద్దేత్తున మహిళలు బ్రహ్మ రథం పట్టారు.. అడుగడుగునా హారత లతో హోరెత్తించారు. ఆనందంతో నాయకులు డప్పులు సౌండ్స్ మధ్య చిందేశారు. గౌతు శిరీష మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసం పుట్టిన పార్టీ అని గ్రామ అభివృద్ధి జరగనున్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు . మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం తెలుగుదేశం పార్టీకే సాధ్యమవుతుందనీ. కావున మీ అమూల్యం ఓటు సైకిల్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

## కొత్త ఓటర్లు అంతా టిడిపికే మద్దతు



**పలాస/మందస, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పలాస మున్సిపాలిటీ 7 వ వార్డు నుంచి సుమారు 60మంది యువకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన పలాస తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష టిడిపి పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ ఇటీవల వైసిపి నాయకులు చేసిన అవినీతి ఆక్రమాలు నచ్చక దేశం గూటికి చేరమని అభివృద్ధి తెలుగుదేశం పార్టీకే సాధ్యపడుతుందని కావున తెలుగుదేశం పార్టీకి సైకిల్ గుర్తుకే మన ఓటు అంటూ యువకులు అన్నారు.

## కొండపల్లి శ్రీనివాస్ సుడిగాలి ప్రచారం



**దత్తిరాజేరు, ఏప్రిల 26, మెజరన్యూస్:** ఎన్నికల ప్రచారం లో భాగంగా గంటలనుండి దత్తిరాజేరు మండలం లో చినకాద కన్నాం ఎం.లింగాలవలస గ్రామాలలో ఇంటింటి ప్రచారం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గజపతినగరం నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి శ్రీ కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం – జనసేన – బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడాలని, అదేవిధంగా నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్న, శాంతిభద్రతలు బాగుండాలన్న తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, అందుచేత సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా, కలిశెట్టి అప్పలనాయుడు ని ఎం.పి. గా గెలిపించాలని, తద్వారా నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్ర శేఖర్, మాజీ ఎంపీపీ బెజివాడ రాజేశ్వరి, పెద్దలు బోధసింగి సత్తిబాబు, వంగపండు కృష్ణ మూర్తి క్లస్టర్ యూనిట్ ఇన్చార్జ్ లు, తాజా మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ లు, తెలుగుదేశం జనసేన భాజపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మందస మండలంలో వైసిపి ఎన్నికల ప్రచారం

### వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు

**పలాస/మందస, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** మందస మండలం పరిధిలో. శనివారం ఉదయం 9 గంటలకు వైసిపి కార్యకర్తలతో భారీ ర్యాలీతో వీరగున్నమ్మ పురం పంచాయతీలో ఎన్నికల ప్రచారం కార్యక్రమం నిర్వహించబడుతుందని సర్పంచ్ కర్రి గోపాలకృష్ణ పత్రిక ప్రకటనలో తెలిపారు అలాగే. మండలంలో కార్యక్రమం 10:30 గంటలకు కుంటికోట గ్రామంలో 11:30 కమలాపురం గ్రామంలో ప్రచార 12:00 గంటలకు అచ్యుతపురం గ్రామంలో ప్రచార కార్యక్ర మం వాసుదేవపురం గ్రామంలో మధ్యాహ్నం 3:30 పిడి మందస గ్రామంలో 4:30 మధ్య గ్రామంలో ప్రచార సాయంత్రం 5:00 గంటలకు దేవుపురం గ్రామం లో 5:30 గల మహాదేవపురం గ్రామంలో ప్రచార కార్యక్రమం సాయంత్రం 6:00 గంటలకు నరసింగపురం గ్రామంలో ప్రచార కార్యక్రమం6:30 చత్రపురం గ్రామంలో ప్రచార కార్యక్రమం సాయంత్రం 7:00 కుంబుగాం గ్రామంలో ప్రచార కార్యక్రమం ఈ కార్యక్రమం వైసిపి కార్యకర్తలు గ్రామాభివృద్ధి కమిటీలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## వైకాపా నుండి తెదేపాలో చేరికలు



**విజయనగరం కలెక్టరేట్, ఏప్రిల 26, మెజరన్యూస్:** విజయనగరం పట్టణం 25వ డివిజన్ మంగళ వీధి కి చెందిన పతివాడ శంకరరావు, పతివాడ రమణ, కోన సాయి లక్ష్మి, పతివాడ మీనా, కొల్లి ఎల్లారావు గారితో పాటు 10 కుటుంబాలవారు ఈరోజు అశోక్ గారి బంగ్లాలో తెలుగుదేశం – జనసేన – బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ అభ్యర్థి, నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారిని పార్టీ కండువాతో ఆహ్వానించడం జరిగింది.

## చిన్నూరు మసీదు ముస్లిం యువత, పెద్దలతో ఆత్మీయ సమావేశం




**అక్కయ్యపాలెం, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** వచ్చే ఎన్నికల్లో వైసీపీకి మద్దతు కోరుతూ విశాఖ ఉత్తర నియోజకవర్గం 26వ వార్డు చిన్నూరు మసీదులో ముస్లిం యువత మరియు పెద్దలతో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గడిచిన ఐదేళ్లలో ముస్లింల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అంతేకాకుండా అన్ని రకాల పదవులలో మరియు ఉద్యోగాలలో సముచిత స్థానం కల్పించారని అన్నారు. ఈ ఎన్నికల్లో మన జగన్మోహన్ రెడ్డి ని మరొక్కసారి ముఖ్యమంత్రి చేయాలని కావున ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలికలు జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు, %యిఎం% కన్వీనర్ బులుసు జగదీష్, అనురాగ్, మరియు నవాబ్, ఖాజా, యూసబ్, ఇస్మాయిల్, మరియు ముస్లిం యూత్ నాయకులు, మరియు 26 వార్డ్ సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ ద్వారా అన్ని వర్గాలకు సంక్షేమం



**ఆమదాలవలస, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ ద్వారా అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందిస్తుందని మండల అధ్యక్షుడు నూకరాజు, టిడిపి పార్టీ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్ , సనపల డిలేశ్వరావు అన్నారు. శుక్రవారం మండలంలో కత్యాచార్య పేట హనుమంతపురం చీమలవలస కాలనీ తదితరు గ్రామాల్లో ప్రసాద్ కార్యక్రమంలో నిర్వహించారు. వాళ్ళు మాట్లాడుతూ రాష్ట్రంలో విధ్వాంస పాలన సాగుతుందని ఆరోపించారు. సంక్షేమ తో పాటు అభివృద్ధి సాధించాలంటే చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో రావాలని వారు ఆకాంక్షించారు. జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కూటమి ఘనవిజయం సాధిస్తుందని వారన్నారు. ఇంటింటి ప్రచారంలో సూపర్ సిక్స్ తో పాటు బాబు గతంలో చేసిన అభివృద్ధి ప్రజలు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అల్లు సూర్యనారాయణ, సనపల చల్లమనాయుడు, గోండు రమణమూర్తి, సనపల నర్సింగరావు, తణుకు కృష్ణారావు, కోరుకొండ రమణ, బొడ్డేపల్లి గౌరీపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల అఫిడవిట్‌లలో తప్పుడు సమాచారం ఇవ్వడంపై అభ్యంతరం



**మాడుగుల, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** మాడుగుల నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈర్లె అనురాధ తన ఎన్నికల అఫిడవిట్ లో ఆర్థిక వనరుల ను వెల్లడించకుండా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని తెలుగు దేశం నాయకులు పైలా ప్రసాదరావు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థుల స్క్రూటిని సందర్భంగా ఈర్లె అనురాధ, బండారు, గవిరెడ్డి అఫిడవిట్ లపై పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈర్లె అనురాధ, ఆమె డమ్మీ అభ్యర్థి బూడి రమణమ్మ దత్త పుణ్యగిరి చిట్స్ కంపెనీ డైరెక్టర్లుగా ఉండి, ఆదాయ వనరులను అఫిడవిట్ లో పేర్కొనలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యేగా పెన్షన్ తీసుకుంటున్న గవిరెడ్డి రామానాయుడు ఆదాయం కింద అఫిడవిట్ లో చూపలేదన్నారు. మంత్రిగా, ఎమ్మెల్యేగా పనిచేసి పెన్షన్ తీసుకుంటున్న బండారు సత్యనారాయణమూర్తి అసలు ఐటి రిటర్న్ దాఖలు చేయలేదని పైలా అభ్యంతరం వ్యక్తం చేశారు. వీటిపై రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని రిటర్నింగ్ అధికారిని కోరారు. ఈ అంశాలను జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఎన్నికల కమీషన్ ఫిర్యాదు చేస్తున్నట్టు వివరించారు.

## సైకిల్ గుర్తు పై ఓటు వేసి దేశం పార్టీ అభ్యర్థి నీ గేలిపించండి



**వంగర, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** మండలంలో పటువర్ధనం గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం లో భాగంగా మే 13వ తేదీన జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో మాజీ మంత్రి వర్యులు, రాజాం నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కోండ్రు మురళి మోహన్ సైకిల్ గుర్తు పై ఓటు వేసి,అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని మాజీ జెడ్పీటీసీ, మాజీ ఎంపీపీ బొత్స వాసుదేవరావు నాయుడు ఓటర్ల ను కోరారు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలనుఆయనతో సహా మాజీ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బెజ్జిపుం పుత్రినాధ బాగెం పేట మాజీ సర్పంచ్ రెడ్డి గోపాల నాయుడు తెలుగు యువత అధ్యక్షులు రవి గ్రామనాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు.

## సాలికమల్లవరంలో వైద్య శిబిరం ఏర్పాటు



**గొలుగొండ, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం సాలికమల్ల వరం గ్రామంలో గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంతో పాటు పొగచెట్లపాలెం, వెంకటాపురం నుంచి వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పరిశుభ్రత పాటించాలన్నారు. వేసవి దృష్ట్యా అత్యవసరం అయితేనే బయటకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో వైసీపీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం



**గొలుగొండ, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం నియోజకవర్గ వైసిపి అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేష్ శుక్రవారం గొలుగొండ మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా సీహెచ్.నాగాపురం, కృష్ణదేవిపేట, కొంగసింగి, ఏఎల్ పురం, లింగందొరపాలెం, గాదంపాలెం, చోద్యం, లింగందొరపాలెం, అమ్మపేట, కొత్తమల్లంపేట గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కోసం మళ్లీ వైసీపీని గెలిపించుకోవాలని కోరారు. తాను గెలిస్తే ఒక్కడినే ఎమ్మెల్యేనని, అదే అయ్యన్నను గెలిపిస్తే నలుగురు ఎమ్మెల్యేలుగా ఉంటారన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైసిపిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## రాంబాబును ఆదుకునేందుకు ముందు కొచ్చిన మానవీయమూర్తులు

**బొబ్బిలి, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** దుర్భరమైన జీవితం గడుపుతున్న పిరిడీ రాంబాబు కి వైద్య సహాయం అందించేందుకు బాధ్యత తీసుకొన్న కారుణ్య, రోటరీ సంస్థల అధ్యక్షులు జె సి రాజు, ఎన్ఆర్ఐ హాస్పిటల్ సీఈఓ ఎస్ శ్రీనివాసన్ లు. ఈ మేరకు ఎన్ ఆర్ఐ సహకారంతో న్యూరాలజిస్ట్ వైద్యులు ఎస్ వెంకటేష్ న్యూరో ఫిజిషియన్ పిరిడీ రాంబాబు గృహానికి శుక్రవారం తీసుకొని వెళ్లి వైద్యం అందించే ఏర్పాట్లను సమకూర్చారు . డాక్టర్ వెంకటేష్ రాంబాబునుక్షుణ్ణంగా పరిశీలించి కావలసిన మందులను ప్రతినెలా ఉచితంగా అందించే ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చి ధైర్యంగా ఉండాలని 6 నెలలు మందులు సక్రమంగా వాడుతూ రోజుకు 30 నిమిషాలు ఫీషియో (శారీరక వ్యాయామం) చేయిస్తూ ,మంచి ఆహారం తీసుకుంటే త్వరలోనే పక్షవాతం నుండి బయట పడవచ్చని సూచించారు ఫీషియో చేయించటానికి కూడా ఫీషియోథెరపిస్టు ను జె సి రాజు సమకూర్చారు .3 నెలల పాటు ఫీషియోసేవలు రాంబాబుకు అందించటానికి వారు ముందుకు వచ్చారు వీరితో పాటు ఐఈఆర్ టి రొటేరియన్ పి కృష్ణ మోహన్ ఫీసియో సేవలు అందిస్తామని తెలియ చేశారు....



కేవలం రాంబాబు కోసమేడాక్టర్ గారిని రప్పించి తనిఖీ చేయించి ఆరోగ్యానికి గట్టి భరోసా ఇచ్చారు ... వైద్యం అందిస్తామని చెప్పిన మాట ప్రకారం రాంబాబుకు వైద్య సహకారం అందిస్తున్నాం అని జేసీ రాజు తెలిపారు.

## గిరిజన గ్రామాల్లో దేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి బేబినాయన సుడిగాలి పర్యటన

**బొబ్బిలి, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగు దేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి బేబినాయన సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ మేరకు శుక్రవారం బొబ్బిలి మండలంలో గల ఎ వెలగవలస, నిమ్మలపాడు, కొయ్యకొండవలస, శివుడుగుడ్డివలస, చెల్లియ్యవలస, మూలవలస గ్రామాలకి తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవ శ్రీ బేబినాయన ఆయా గ్రామాల్లో ఉన్న పెద్దలందరితో కలసి గడప గడపకి వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ప్రచారం చేస్తూ,ప్రజలతో మమేకం అయ్యి వారి మద్దతు కోరడం జరిగింది. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపునకు అందరూ కలిసి మద్దతు ఇవ్వాలని కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తనను, ఎంపి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు ను సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బేబీ నాయన కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బేబినాయన తో పాటు సర్పంచ్ తమ్మిరెడ్డి సత్యం , రెడ్డి సంజీవి,మాజీ సర్పంచ్ కునుకు కృష్ణమూర్తి, ఎంపీటీసీ ప్రతినిధి కునుకు శివ తదితరులు పాల్గొన్నారు.



అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అల్లాడ.భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సింగనపల్లి ఈశ్వరరావు, తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రావాలి

### : ఎంపిపి లక్ష్మీ వేణుగోపాల్ నాయుడు

**బొబ్బిలి, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రావాలి అని బొబ్బిలి ఎంపిపి శంభంగి ఊ వేణుగోపాల్ నాయుడు తెలిపారు. ఈ మేరకు బొబ్బిలి మండలం కారడ గ్రామంలో శుక్రవారం సాయంత్రం రెండోవ రోజున బొబ్బిలి మండల ఎంపీపీ శ్రీ శంబంగి లక్ష్మి వేణు గోపాల నాయుడు సార్వత్రిక ఎన్నికల ప్రచారం కొనసాగించారు.ప్రతి గడపకు వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వైసిపి ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని వివరిస్తూ మళ్లీ సంక్షేమ పాలన కావాలంటే మీ అమూల్యమైన ఓటు హక్కును ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంఎల్ఏ అభ్యర్థి శ్రీ శంబంగి వెంకట చిన అప్పల నాయుడు ని, ఎంపీ అభ్యర్థి శ్రీ బెల్లాన చంద్రశేఖర్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో



జెసిఎస్ కన్వీనర్ తమ్మారెడ్డి దామోదర్ రావు,గ్రామ సర్పంచ్ ప్రతినిధి చౌక్కాపు సంజీవ్ నాయుడు,ఎంపీటీసీ ప్రతినిధి డోకుల తిరుపతి రావు, వాకడ త్రినాధ్ నాయుడు,వివిధ గ్రామ సర్పంచ్లు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరోసారి సీఎంగా జగన్‌ను గెలిపించాలి

**మెళియాపుట్టి, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన సీఎం ను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని పాతపట్నం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి కోరారు. శుక్రవారం మెళియాపుట్టి మండలం గొడ్డ, సాలిపాలెం, నేల బొంతు, తదితర గ్రామములో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె గడపగడపకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలతో పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు పేద ప్రజల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్న జగనన్నకు ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. గిరిజనుల అభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలుచేసి గిరిజన గ్రామాలకు సీఎం మౌలిక వసతులు కల్పించారన్నారు. పేదలకు మేలు చేస్తున్న జగనన్న ను మరోసారి సీఎం అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. అర్హత ప్రామాణికంగా రాజకీయాలకు అతీతంగా గ్రామ వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులు ఇంటి వద్దకే సీఎం జగన్ మోహన్ రెడ్డి అందించారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధముగా గ్రామ వాలంటీర్ల ద్వారా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధనకు



సీఎం కృషి చేస్తున్నారని అన్నారు. ఎన్డిఏ కూటమి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తనను ఎంపీగా పేరాడ తిలక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్, మండల కన్వీనర్ పల్లి యోగి, కరణం శశిభూషణ్ రెడ్డి, లఎంపీటీసీ ప్రతినిధి పోలాకి జయముని రావు, చక్రపాణి, ఈశ్వర రావు, రవి, బాలకృష్ణ, ప్రసాదరావు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర భవిష్యత్ కోసం ఎన్డీఏని గెలిపించాలి

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర

**గొలుగొండ, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** రాష్ట్ర భవిష్యత్ కోసం ఎన్డీఏ కూటమిని గెలిపించాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. శుక్రవారం గొలుగొండ మండలం కొత్తఎల్లవరం గ్రామంలో నర్సీపట్నం నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి ఎంపీ కూటమి అభ్యర్థి సీఎం రమేష్ తరపున ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అమలయ్యే పథకాలను వివరించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఏ రంగం కూడా అభివృద్ధి చెందలేదన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం, యువతకు ఉపాధి అవకాశాల కోసం ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావల్సిన అవసరం ఉందన్నారు. కావున వచ్చే



ఎన్నికల్లో మద్దతు ఎన్డీఏ కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీఎం రమేష్ బారమరిది సారధితో పాటు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గౌరినాయుడు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, మండల ప్రధాన కార్యదర్శి రమణ యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీకి ఓటు భయం పట్టుకుంది ఎంపీపీ చొక్కపు లక్ష్మణరావు

**రామభద్రపురం, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** ప్రజాదారణ చూస్తుంటే జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రజలు గుండెల్లో ఉన్నాయని అర్థమవుతుందని మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి, రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఎంపీపీ చొక్కాపులక్ష్మణరావు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మైనార్టీలలో గుండెల్లో శిరస్థాయిగా నిలిచిపోయారని ప్రజల కోసం నిరంతరం పనిచేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ఆయన అన్నారు ఈ రాష్ట్రం చేస్తున్న అభివృద్ధి చూసి పక్క రాష్ట్రాల్లో ఈ యొక్క పథకాల ఆ రాష్ట్రం అమలు చేస్తున్నారని ఆయన అన్నారు తారాపురం కాలనీలో ప్రతి ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి బొబ్బిలి ఎమ్మెల్యే చంబంగి వెంకట చిన్నప్ప నాయుడు పార్లమెంటు సభ్యులు బెల్లనచంద్రశేఖర రావును అత్యధిక మేజటితో గెలిపించాలని ఓటర్ ను కోరారు



ఈ కార్యక్రమంలో మండల జేఏసీ కన్వీనర్ చింతల సింహాచలనాయుడు బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ దబ్బ్యూ రాయులు పిఎసిఎస్ అధ్యక్షులు కిరళ చంద్రశేఖర్ వైసీపీ నాయకుడు కటికి చిన్నారావు కనిమేరకు అప్పారావు అద్దాల వెంకట్రావు వైసిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీ వీడి పలువురు దేశం పార్టీ లోకి చేరికలు

**తెర్లాం, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గంగన్నపాడు గ్రామములో వైసిపి వీడి పలువురు కూటమి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బేబీ నాయన సమక్షంలో దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్ర వారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన రాగాల సింహాచలం రమేష్ గొట్టాపు తిరుపతి ఈ దుబిల్లిరామారావు మరో 6గురు బెబినాయన పట్ల ఆకర్షితులై పార్టీలో చేరారు. బొబ్బిలి నియోజక వర్గంలో బేబి నాయన పలు సేవలు అందించేందుకు కృషి చేసిన మహనీయులను వారు కొనియాడారు. మే నెల 13 న జరుగు అసెంబ్లీ ఎన్నికల లో బేబి నాయన ను అత్యధిక ఓట్లు వేసి అఖండ విజయం సాధించే దిశగా అడుగులు వేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జరిగిన కార్య క్రమంలో వారితో పాటు ఉమ్మడి పార్టీ నాయకులు గిరడ అప్పల



స్వామి మండల పార్టీ నాయకులు వెంకట నాయుడు వెంకటేశ్వరరావు శంకర రావు కరణం రమేష్ తాడి పాలినాయుడు పలు గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చేతివాటం ప్రదర్శించిన ఎన్ఆర్ఈజీఎస్ మేట్

**మాడుగుల, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** మాడుగులలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న మేటు చేతివాటం ప్రదర్శించాడు. జాబ్ కార్డు కలిగిన కూలీలు కొంతమంది పనికి రాకపోయినా వారు వచ్చినట్టుగా వారి ఇళ్లకు వెళ్లి మస్తర్లు వేసి వారికి వచ్చిన కూలి డబ్బులు బయోమెట్రిక్ మిషన్ ద్వారా వేలిముద్ర వేసి కొన్ని నెలల కూలి డబ్బులు వేల రూపాయలు మేటు మామిడి సత్తిబాబు కాజేసినట్టు ఉపాధి కూలీలు కోన సూరిబాబు, కుర్రెడ్డి చెల్లయమ్మ, తూరి బిల్లి సత్యవతి, తూరిబిల్లి వెంకట్రావు తదితర ఉపాధి కూలీలు ఆరోపించారు. కూలీల మస్తరులు, ఉపాధి పనులు నిర్వహణ తదితర వాటిపై పూర్తిస్థాయి విచారణ చేపడితే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని మేటి చేతివాటం బట్టబయలు అవుతుందని వారు పేర్కొన్నారు. దీనిపై మాడుగుల ఎంపిడిఒ కాళీప్రసాద్‌కు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో ఈశ్వరరావుకు బాధిత ఉపాధి కూలీలు తమకు న్యాయం చేయాలని పిర్యాదు చేశారుఅందిన ఫిర్యాదుపై విచారణ చేపట్టి తగిన న్యాయం చేస్తానని అధికారులు చెప్పారని ఉపాధి కూలీలు తెలిపారు.

## నేడు పట్టణంలో విద్యుత్ సరఫరా నిలుపుదల

**నరసన్నపేట, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని గాంధీనగర్, కొత్త వీధి, నాయుడు వీధి, నేతాజీ వీధి, భవానిపురం, దేశవానిపేట, పురుషోత్త నగర్ కాలనీ, లచ్చుమన్నపేట, ఆదివారం పేట, వీర నాయుడు కాలనీ, తిరుమల వీధి, బోరిగివలస,ఈదుల వలస జంక్షన్ పరిధిలో శనివారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడుతుందని, విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించే ప్రక్రియ చేపడుతున్నట్లు అందువల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించవలసిందిగా విద్యుత్ శాఖ ఏఈ కోటేశ్వరరావు తెలియజేశారు.

## సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి శంభంగి 28వ వార్డు, రామభద్రపురం మండలంలో ప్రచారం



**బొబ్బిలి, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి శంభంగి వెంకట చిన అప్పలనాయుడు శనివారం ఉదయం 7:00 గంటలకు బొబ్బిలి పురపాలక సంఘం 28వ వార్డులో ప్రచారం పాల్గొంటారు. అనంతరం రామబద్రపురం మండలం లో సాయంత్రం 4:00 గంటల నర్సాపురం గ్రామంలో, 5:00 గంటలకు దుప్పలపూడి గ్రామంలో, 6:00గంటలకు పాతరేగ గ్రామంలో 7:00గంటలకు కొత్తరేగ గ్రామంలో, 8:00గంటలకు మామిడివలస గ్రామంలో బొబ్బిలి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. కావున ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, హాజరుకావాలని కోరుతున్నాం.

## నామినేషన్ల పరిశీలన పూర్తి

- ఆమోదించిన నామినేషన్లు 8
- తిరస్కరించిన నామినేషన్లు 3



**నరసన్నపేట, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** ఎన్నికల నియమావళి ప్రకారము నామినేషన్ల పరిశీలన అనంతరము నరసన్నపేట నియోజకవర్గం నుండిఎన్నికల్లో పోటీ చేసేందుకు 8 నామినేషన్లు అనుమతించబడ్డాయని వారి వివరాలు. మంత్రి నరసింహమూర్తి ( కాంగ్రెస్ పార్టీ ) గోకర్ల సింహాచలం (బహుజన్ సమాజ్ పార్టీ ) ధర్మాన కృష్ణ దాస్ ( వైయస్సార్సీపి ) బగ్గు రమణమూర్తి (టిడిపి) కాయ కామేశ్వరి (నవరంగ్ కాంగ్రెస్ పార్టీ ) చీపురు రవి (జై భారత్ నేషనల్ పార్టీ) బోర వెంకట శతేంద్రనాథ్ అభిషేక్ (ఇండిపెండెంట్ ) మైలపల్లి జగదీష్ (పిరమిడ్ పార్టీ), తిరస్కరించిన నామినేషన్లు : ధర్మాన కృష్ణ చైతన్య, బగ్గు సుగుణమ్మ, సత్య ఎస్ వి ఎస్ ఆర్ కే తాడి నరసన్నపేట నియోజకవర్గము నుండి పోటీ చేసేందుకు అర్హత కలిగిన నామినేషన్లు 8 గా ఎన్నికల రిటర్నింగ్ అధికారిప్రకటించారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరము పోటీలో ఎంతమంది ఉంటారో వేచి చూడాలి.

## చలివేంద్రం ఏర్పాటు



**పాతపట్నం, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** పరుల కోసం పాటు పడని బ్రతుకెందుకు అని ఓ కవి అన్నారు.ఆ మాటను ఆకళింపు చేసుకున్నారు పాతపట్నానికి చెందిన యువకుడు పద్ద కోటేశ్వరరావు. ఈ మండు వేసవిలో బాటసారులు దాహర్తి తీర్చేందుకు తన సొంత ఖర్చులతో స్థానిక సత్యసాయి మందిరం కూడలి వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసి చల్లని మజ్జిగను పంపిణీ చేస్తున్నారు. వయసులో చిన్నవాడైనా, ఆయన సేవా గుణానికి బాటసారులు ప్రశంసించారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలులో విక్టరీ ప్రభంజనం

**పాతపట్నం, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** స్థానిక విక్టరీ పాఠశాల ఈ ఏడాది పబ్లిక్ పరీక్షలు లో 566 అత్యధిక మార్కులతో బాటు...అన్నీ ఫస్టు క్లాసులు తో బాటు శత శాతం ఫలితాలు సాధించింది విక్టరీ. ఈ ఫలితాలు పై యాజమాన్య సభ్యులు అప్పారావు, తారకేశ్వర రావు, ప్రిన్సిపాల్ శంకరనారాయణ ఉపాధ్యాయులు, విజేతలను అభినందించారు.

## కొప్పర వలసలో రామ మందిర అభివృద్ది పనులకు శంకుస్థాపన



**వంగర, ఏప్రిల్ 26, మేజర్‌న్యూస్:** వంగర మండలంలోని కొప్పర వలస గ్రామంలో రామ మందిర అభి వృద్ధి పనులు కోసం శంకుస్థాపన చేశారు.గ్రామ పెద్దలు, గ్రామస్థులు ఆధ్వర్యం లో బొడ్లపాడు స్వామిజి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం పైభాగం లో సీతాములు వారి విగ్రహాలు ఏర్పాటు, ఆలయం ముందు భాగం లో పూజలు చేసుకొనేందుకు మండపం ఏర్పాటు, ఆలయం విద్యుత్ దీపాలు అలంకరణ తదితర పనులుకు శంకు స్థాపన చేసి పూజలు నిర్వహించారు.